Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12




శుక్రవారం, 14 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



## అందరికీ సమాన హక్కులు: జగదీశ్‌రెడ్డి

ఉదయం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పాల్గొన్న బీఆర్ఎస్ సభ్యుడు జగదీశ్‌రెడ్డి.. స్పీకర్‌ను ఉద్దేశించి 'ఈ సభ మనందరిది. మనందరికీ సమాన హక్కులున్నాయి. మనందరి తరఫున మీరు పెద్ద మనిషిగా మాత్రమే ఆడ కూర్చున్నరు తప్ప ఈ సభ మీ సొంతం కాదు..' అని వ్యాఖ్యానించడం వివాదానికి దారితీసింది.



# మాటల దుమారం

## జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్

బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై వేటు

మీరు పెద్దమనిషి మాత్రమే..

సభ మీ సొంతం కాదని స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలే కారణం

సభాపతి ఆదేశాలతో సభ నుంచి వెళ్లిపోయిన జగదీశ్‌రెడ్డి

ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులు.. సభ నుంచి వాకౌట్

ప్రతిపక్షాలు గవర్నర్ ప్రసంగంపైనే మాట్లాడాలి. ఇప్పటి వరకు అధికార పక్ష సభ్యులు గవర్నర్ ప్రసంగంపైనే మాట్లాడారు. నన్ను ప్రశ్నించడమే సభ సంప్రదాయాలకు విరుద్ధం. మాట్లాడే సమ యంలో అసహనానికి గురికావొద్దు. సభాసంప్రదాయాలను కాపా డాలి. పదేళ్లు మంత్రిగా ఉన్నారు.. సభా సంప్రదాయాలను తప్పుదోవ పట్టించడం సరికాదు. – జగదీశ్‌రెడ్డికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సూచన

*బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి వ్యవహరించిన తీరు చాలా బాధాకరం. ఏకవచనంతో స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడటం సరికాదు. నిబంధనల ప్రకారం ఏ సభ్యుడు కూడా సభలో లేదా సభ వెలుపల స్పీకర్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదు. స్పీకర్ చర్యలు, అధికారాలను ప్రశ్నించే అధికారం ఏ సభ్యుడికి లేదు. సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.*

*సభ్యులందరి కోరిక మేరకు జగదీశ్ రెడ్డిని ఈ సెషన్ ముగిసే వరకు సస్పెండ్ చేయాలని ప్రతిపాదిస్తున్నా.*
*– శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు*





# నియంతృత్వ పోకడ

## కుట్రపూరితంగా ప్రభుత్వం జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేసింది

### ఆయన అగౌరవపరిచే పదాలు వాడలేదు

### నేడు ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం.. కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్, మార్చి 13:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడంపట్ల ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ, కుట్ర పూరితంగానే జగదీశ్ రెడ్డిని ప్రభుత్వం సస్పెండ్ చేయించిందన్నారు. అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేసి, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. జగదీశ్‌రెడ్డి అనని మాటలను అన్నట్టుగా ప్రభుత్వం చిత్రీకరించందని ఆరోపించారు. ప్రభుత్వం కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు వసూలు చేస్తున్నదని ఆరోపించిన కేటీఆర్.. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తారనే భయంతో, నియంతృత్వ పోకడతో తమ గొంతునొక్కే ప్రయ త్నం చేస్తున్నదని మండిపడ్డారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా ఎన్టీఆర్‌మార్గ్‌లోని అంబేద్కర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలసి కేటీఆర్ నిరసన తెలిపారు. జగదీశ్‌రెడ్డి ఎక్కడా స్పీకర్‌ను అగౌరవపరిచేలా మాట్లాడలేదని ఈ సందర్భంగా కేటీఆర్ పేర్కొన్నారు. కనీసం వివరణ కూడా అడగకుండా, ఏం తప్పు చేశారో చెప్పకుండానే ప్రభుత్వం నియంతృత్వ పోకడతో జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేసిందని ఆరోపించారు.

#### చరిత్రలో ఇదో చీకటి రోజు..


కాంగ్రెస్ పార్టీ పట్టపగలే ప్రజాస్వామ్యం గొంతు కోసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఇదో చీకటి రోజని పేర్కొన్నారు. అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు, అక్రమ అరెస్టులు చేయిస్తున్న ప్రభుత్వం.. అసెంబ్లీలో సస్పెన్షన్ పేరుతో ప్రతిపక్షం గొంతు నొక్కుతున్నదని – మిగతా 2వ పేజీలో

# తెలంగాణ రైజింగ్‌కు మద్దతునివ్వండి!

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్‌లో నిర్వహించే అంతర్జాతీయ కార్యక్రమాల వివరాలు తెలిపిన సీఎం

తమ మంత్రిత్వ శాఖ సహకారం ఉంటుందని కేంద్రమంత్రి హామీ



**హైదరాబాద్, మార్చి 13:** రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్య క్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం ఢిల్లీలో ఆయ న్ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా 2025లో హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్‌టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తోపాటు వినోద పరిశ్రమలో తెలం గాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్రమంత్రి జైశంకర్ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా 'తెలంగాణ రైజింగ్'ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో, భారత్‌లో జరిగే కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, హైదరా బాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి – మిగతా 2వ పేజీలో



# ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

## కాంగ్రెస్ నుంచి ఎన్నికైన అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్

## సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రావణ్

**హైదరాబాద్, మార్చి 13:** తెలంగాణలోని ఎమ్మెల్యే కోటా లోని ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటన జారీ చేశారు. ఈ క్రమం లోనే ఎమ్మెల్సీ అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్ పెద్దల సభకు ఎన్నికవగా బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు స్వతంత్ర అభ్యర్థులతో కలిపి మొత్తం 11 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అయితే స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లను సరిగా దాఖలు చేయని కారణంగా అవి తిరస్కరణకు గురయ్యాయి. దీంతో ప్రధాన పార్టీల తరఫున నామినేషన్లు దాఖలు చేసిన ఐదుగురు అభ్యర్థులు ఏక^గ్రీవంగా ఎన్నికయ్యారు. అసెంబ్లీలో ఎమ్మె ల్యేల సంఖ్యా పరంగా కాంగ్రెస్ నాలుగు స్థానాలు గెలుచుకునే అవకాశం ఉన్నప్ప టికీ.. పొత్తులో భాగంగా సీపీఐకి ఒక సీటు కేటాయించింది. ఫలితంగా కాంగ్రెస్ నుంచి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రావణ్ నామినేషన్ దాఖలు చేసి కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు.

# పంటలు ఎండినా పట్టించుకోరా?

## దీనిని కూడా కేంద్రంపై నెట్టేస్తారా?

రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శ



**హైదరాబాద్, మార్చి 13:** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని.. రాష్ట్రవ్యాప్తంగా 56 లక్షల ఎకరాల్లో వరి, 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేసినా ఆయా పంటలకు తగిన సమయంలో నీటిని వదలకపోవడంవల్ల ఇప్పటికే దాదాపు 10 లక్షల ఎకరాల మేరకు పంట ఎండిపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఆయకట్టు చివరి పంటలకు నీళ్లందక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని.. అయినా ప్రభు త్వ యంత్రాంగం రైతులను ఆదుకునేందుకు, పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు నిండిపోయాయన్నారు. ఫలితంగా వానాకాలంలో రికార్డు స్థాయిలో 160 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా వరి ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని యాసంగిలోనూ 56లక్షల ఎకరాల్లో వరి, మరో 7 లక్షల ఎకరాల్లో – మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగ్రాత్రం - మనసేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 14 మార్చి, 2025

# నియంతృత్వ పోకడ

(మొదటి పేజీ తరువాయి)

దుయ్యబట్టారు. అసెంబ్లీలో ప్రజల సమస్యలపై మాట్లాడే అవకాశం ప్రతిపక్షాలకు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దళితుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.

**కమీషన్ల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే..**

కాంట్రాక్టర్ల నుంచి ప్రభుత్వం వసూలు చేస్తున్న కమీషన్ల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ఉద్దేశపూర్వకంగా రేవంత్‌రెడ్డి సర్కారు తనను సస్పెండ్ చేసిందని ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. మీడియా పాయింట్‌వద్ద తమకు మాట్లాడే అవకాశం రాకుండా 26 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాట్లాడించి, అసత్యాలను ప్రచారం చేసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సభలో తాను మాట్లాడటం మొదలు పెట్టగానే కాంగ్రెస్ సభ్యులు అరవడం మొదలు పెట్టారని వెల్లడించారు. వారిని అదుపు చేయమని స్పీకర్‌కు తాను పదేపదే విజ్ఞప్తి చేసినట్టు పేర్కొన్నారు. ఆ సందర్భంలోనే ఈ సభ కాంగ్రెస్ పార్టీది కాదని తాను పేర్కొన్నానన్నారు. సభలో అందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని గుర్తు చేయడంతోపాటు అధికార పక్ష సభ్యులను కంట్రోల్ చేయాల్సిన అవసరాన్ని స్పీకర్‌కు గుర్తు చేసినట్టు చెప్పారు. సీఎం మెప్పు పొందేందుకే తనను సస్పెండ్ చేసినట్టు జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. తన సస్పెన్షన్‌తో ప్రజల గొంతు నొక్కలేరని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా వాటిని ప్రజల మధ్య ఎండగడతామన్నారు.

# తెలంగాణ రైజింగ్‌కు మద్దతునివ్వండి!

(మొదటి పేజీ తరువాయి)

చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వశాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్రమంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈసందర్భంగా హామీ ఇచ్చారు. సీఎంతో పాటు విదేశీ వ్యవహారాల శాఖ మాజీమంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్‌కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు.

# పంటలు ఎండినా పట్టించుకోరా?

(మొదటి పేజీ తరువాయి)

మొక్కజొన్న పంటతో పాటు జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు కూడా వేశారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి పంటలు వేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం చెప్పలేదన్నారు. యాసంగిలో ఏ ప్రాంతంలో ఏ పంట వేయాలనే అంశానికి సంబంధించి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను కూడా వ్యవసాయ శాఖ అమలు చేయలేదన్నారు. మరో నెల రోజుల్లో పంటలు కోతకు రాబోతున్న తరుణంలో పొలాలకు నీరందక పోవడంవల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయన్నారు. చెరువుల్లో నీరు తగ్గడంతో భూగర్భ జలాలు పడిపోయి బావులు, బోర్ల కింద పంటలన్నీ ఎండి నేలరాలుతున్నాయని తెలిపారు. ముమ్మాటికీ ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని ఆయన ఎండగట్టారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి, ఎల్ఎండీ, సింగూరు సహా రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో 340 టీఎంసీలకుపైగా నీటి నిల్వ ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయన్నారు. దీనిని కూడా కేంద్రంపై నెట్టేసి తప్పించుకోవాలనుకుంటున్నారా? అని ఆయన ప్రశ్నించారు. ఇందులో 150 టీఎంసీల మేరకు డెడ్ స్టోరేజీ పోగా, మరో 190 టీఎంసీలకుపైగా నీరు అందుబాటులో ఉందన్నారు. తాగునీటి అవసరాలకు మినహాయించి మిగిలిన నీటిని సకాలంలో విడుదల చేసి చెరువులు నింపినట్లయితే పంటలు ఎండిపోయే దుస్థితి తలెత్తేది కాదన్నారు. ఎండిపోతున్న పంటలను రక్షించడానికి రైతులు ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర పోతోందన్నారు. పంటలు ఎండిపోయి పశువుల మేతకు వదిలేస్తున్నా.. ఎండిన పంటను తగలబెడుతున్నా వ్యవసాయశాఖ మేల్కోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే రైతు భరోసా సాయం అందక రైతులు ఇబ్బంది పడుతున్నాని.. రుణమాఫీ పూర్తిగా అమలు కాక 20 లక్షలకుపైగా రైతులు అప్పులు చెల్లించకలేక అల్లాడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యమంటే ఇదేనా అని ప్రశ్నించారు. కనీసం రైతులు పడుతున్న ఇబ్బందులపై అసెంబ్లీలో చర్చించాలనే ఆలోచన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే రాష్ట్ర రైతాంగం పడుతున్న ఇబ్బందులపై అసెంబ్లీలో చర్చించాలని.. అసెంబ్లీ సాక్షిగా రైతులను ఆదుకునేందుకు సాగునీటిని అందిస్తామని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

# భవిష్యత్తులో గ్లోబల్ లీడర్‌గా మైనింగ్ రంగం

**గోవా రోడ్‌షోలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 13:** ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ విధానం అమలు, క్రిటికల్ మినరల్స్ కోసం వేలం నిర్వహించడం ద్వారా మైనింగ్ రంగం లో కీలక ఘట్టాన్ని ఆవిష్కరించామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం గోవాలో కేంద్ర గనుల శాఖ ఆధ్వ ర్యంలో జరిగిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తులో మైనింగ్ రంగాన్ని దేశంలో గ్లోబల్ లీడర్‌గా నిలిపేందుకు మరింత కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రేర్‌ఎర్త్ ఎలిమెంట్స్, లెడ్, జిం క్, డైమండ్, గోల్డ్, కాపర్, వెనేడియం అన్వేషణ కోసం ఏపీ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జారండ్ తదితర రాష్ట్రాల్లో 13 బ్లాకుల వేలం ప్రారంభించామన్నారు. పారదర్శకమైన వేలం విధానాన్ని తీసుకురావడం ద్వారా మైనింగ్ రంగం కొత్త పుంతలు తొక్కిందన్నారు. గతంలో ఖనిజాల అన్వేషణలో ప్రైవేటు రంగ సంస్థలకు అవకాశాలు ఉండేవి కావని, ఆ ఇబ్బందులను గుర్తించిన కేంద్రం 2023లో మైన్స్ అండ్ మినరల్ చట్టాన్ని తీసుకొచ్చి నూతన లైసెన్స్ జారీ విధానాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ఇప్పటివరకు దేశంలో 24 క్రిటికల్ మినరల్స్ బ్లాక్స్‌ను విజయవంతంగా వేలం వేశామన్నారు.

**69, 988 సర్జరీలతో రికార్డు**

తెలంగాణలోని బీబీనగర్ ఎయిమ్స్ 69, 988 సర్జరీలతో సరికొత్త రికార్డు సృష్టించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో రోగులకు సేవలు అందిస్తోందని 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.

# రేపటి నుంచి ఒంటిపూట బడులు

**ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు**

**హైదరాబాద్, మార్చి 13:** ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు అమలు కానున్నాయని రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించింది. ఏప్రిల్ 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు ఇది వర్తిస్తుందని తెలిపింది. ఈమేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఒంటి పూట బడుల నేపథ్యంలో పాఠశాలలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పనిచేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మధ్యాహ్న భోజనం అందించి పిల్లలను ఇంటికి పంపాల్సిందిగా అధికారులకు ఆదేశాలను జారీ చేసింది. 10వ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని వెల్లడించింది.

# మాటల దుమారం

**హైదరాబాద్, మార్చి 13:** బడ్జెట్ సమావేశాలు రెండో రోజు వాడీవేడిగా నడిచాయి. గురువా రం సభ ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీర్మానం ప్రవేశపెట్టిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో సభలో దుమారం లేచింది. గవర్నర్ ప్రసంగంపై, స్పీకర్‌ను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయని మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ సభ్య లు తీవ్రంగా తప్పుబట్టారు. జగదీశ్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని మంత్రి సీతక్క సభాపతిని కోరారు. ఈ సెషన్స్ వరకు ఆయన్ను సస్పెండ్ చేసి.. విచారణకు ఎథిక్స్ కమిటీకి నివేదించాలని డిప్యూటీ సీఎం భట్టి కోరారు. అనంతరం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రతిపాదనల మేరకు జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చే స్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం జరిగే బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ ఆయనపై వేటు కొనసాగనుంది. దీనిపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు. పోడియం వద్దకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే సస్పెన్షన్ గురైన జగదీశ్‌రెడ్డి సభను వీడి వెళ్లిపోవాలని స్పీకర్ ఆదేశించడంతో ఆయన సభను వీడారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సైతం తమ ఆందోళనను విరమించి సభ నుంచి వాకౌట్ చేశారు. కాగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు గాను రెండో రోజు అసెంబ్లీలో స్పీకర్‌పై జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో సభ్యుల గందరగోళం మధ్య ఉదయం 11.55 గంటలకు సభను వాయిదా వేయగా.. అనంతరం మధ్యాహ్నం 3.35 గంటలకు సభ తిరిగి ప్రారంభమైంది. వెంటనే స్పీకర్‌పై జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం, రామచంద్రనాయక్, మందుల సామ్యేల్, మంత్రులు సీతక్క, ఉత్తమ్, డిప్యూటీ సీఎం భట్టి.. సభ్యుడి సస్పెన్షన్‌పై ప్రతిపాదించారు. మంత్రి శ్రీధర్ బాబు రూల్ బుక్ ఆధారంగా తీర్మానం ప్రవేశపెట్టగా స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు.

**సభలో అందరికీ సమాన అవకాశాలు: జగదీశ్‌రెడ్డి**

గవర్నర్ మనస్ఫూర్తిగా తన ప్రసంగాన్ని చదివి ఉండరని, ఏదో మెకానికల్‌గా చదివారని జగదీశ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగాన్ని చాట్ జీపీటీ ఏఐ వాడి రూపొందిం చారని ఆరోపించారు. 15 నెలల పాలనను కేవలం 15 నిమి షాల్లో చదివేశారన్నారు. 36 నిమిషాల్లో 360 అబద్ధాలను గవర్నర్ చేత చెప్పించారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేశారా? మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశారా? రైతు కూలీలకు రూ.12వేలు ఇచ్చారా? విద్యార్థినులకు స్కూటీలు ఇచ్చారా? తులం బంగారం ఇచ్చారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికారం కోసం లక్షల అబద్ధాలు చెప్పారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను గవర్నర్ ప్రసంగంపైనే మాట్లాడుతున్నానని.. అధికార పక్షం నుంచి మంత్రి ఏం మాట్లాడారో.. రాష్ట్రమంతా చూస్తోందని.. ఆయన మాట్లాడిన మాటలకు.. గవర్నర్ ప్రసంగానికి సంబంధం ఉందా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. దానిపై తేల్చాలని.. సభలో ఉండమంటే ఉంటా? లేకపోతే పోతానన్నారు. సభలో జరుగుతున్నతదంతా రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. జగదీశ్ రెడ్డి మాట్లాడుతుండగా మధ్యలో కాంగ్రెస్ సభ్యులు రన్నింగ్ కామెంట్ చేయగా, 'నా ముందు మాట్లాడొద్దు.. మూస్కోండి' అని వ్యాఖ్యానించారు. 'తాను ఏం విరుద్ధంగా మాట్లాడానో చెప్పాలన్నారు. ఈ సభ అందరిదీ. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు' అంటూ స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా, ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు తీవ్రంగా మండిపడ్డారు.

**సస్పెండ్ చేసి ఎథిక్స్ కమిటీకి నివేదించాలి: డిప్యూటీ సీఎం**

జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క పేర్కొ న్నారు. గవర్నర్‌ను అవమానించారని, ఇప్పుడు స్పీకర్‌ను సైతం అవమానించారని అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేయడం తప్పని, సభను నడిపేందుకు స్పీకర్‌కు విశేషమైన అధికారాలు ఉంటాయన్నారు. స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలు సభనే కాకుండా సమాజాన్ని కూడా బాధపెడుతున్నాయని అందు కే సభ్యున్ని ఈ సెషన్స్‌కు సస్పెండ్ చేసి ఆయన తీరును ఎథిక్స్ కమిటీకి నివేదించాలని కోరారు.

**స్పీకరే సుప్రీం.. అందరూ గౌరవించాల్సిందే: ఉత్తమ్**

శాసన వ్యవస్థ లో స్పీకరే సుప్రీం అని, అందరూ ఆ యన్ను గౌరవించాల్సిందేనని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. స్పీకర్‌ను ఎవరూ ప్రశ్నించేందుకు అధికారం లేదన్నారు. జగదీశ్‌రెడ్డి వ్యవహరించిన తీరు అత్యంత దుదృష్టకరమన్నారు. శాసన వ్యవస్థను అవమానించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల విషయాన్ని ఎథిక్స్ కమిటీకి పంపాలని అన్నారు.

**జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలు జుగుప్సాకరం: సీతక్క**

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రతిపాదించారు. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని మండిపడ్డారు. స్పీకర్ అంటే వ్యక్తి కాదని... వ్యవస్థ అని తెలిపారు. ఓ దళితుడు స్పీకర్ కుర్చీలో కూర్చోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ఏకవచనంలో స్పీకర్‌ను అవమానించారన్నారు.

**ఏం తప్పు మాట్లాడారు: మాజీమంత్రి హరీశ్‌రావు**

జగదీశ్‌రెడ్డి ఏం తప్పు మాట్లాడార ని హరీశ్‌రావు సభ లో ప్రశ్నించారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయనడంలో తప్పులేదన్నారు. శాసనసభ అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి సంబంధించినది కాదన్నారు.

# ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు

**వారిని తరమిస్తేనే.. పార్టీకి మంచి రోజులు.. రాజాసింగ్ సంచలన కామెంట్స్**




**హైదరాబాద్, మార్చి 13:** బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ సంచలన కామెంట్స్ చేశారు. పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ ఎమ్మెల్యే లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రాజాసింగ్ ఆ పార్టీపైనే మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీలో హిందూ ఐడియాలజికల్‌గా పోరాటం చేసిన వ్యక్తిగా రాజాసింగ్‌కు ప్రత్యేకమైన పేరు ఉంది. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

# దక్షిణాదిపై కేంద్రం కుట్రలను తిప్పికొడతాం

**డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం**
**బీజేపీ ప్రభుత్వ ప్రతీకార చర్యలు**
**తెలంగాణలోనూ అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తాం..**
**తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి**
**ఢిల్లీలో ముఖ్యమంత్రిని కలిసిన డీఎంకే బృందం**



**హైదరాబాద్, మార్చి 13:** నియోజకవర్గాల పునర్విభజనతో కేంద్ర ప్రభు త్వం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయాలని చూస్తున్నదని, ఆ కుట్రలను తిప్పికొట్టే ఉద్యమంలో తానూ భాగస్వామినవుతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గాల డిలిమిటే షన్ అంశంపై చర్చించేందుకు ఈ నెల 22న చెన్నైలో జరుగనున్న సమావేశానికి హాజరు కావాలని ఇప్పటికే తమిళనాడు సీఎం స్టాలిన్ పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాసిన సంగతి విదితమే. త్వరలో ఏర్పాటు చేయనున్న ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ)లో భాగస్వామి కావాలని తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్ ముఖ్య మంత్రులను లేఖలో స్టాలిన్ కోరారు. దీనిలో భాగంగానే తమిళనాడు మంత్రి కేఎన్ నెహ్రూ నేతృత్వంలో డీఎంకే ప్రతినిధుల బృందం బుధవారం ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి సదస్సుకు ఆహ్వానించింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు ప్రాధాన్య తను కుదించే కుట్ర అని ఆరోపించారు 2026- జనగణన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపట్టాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం అందుకు అనుగుణం గా నడచుకోవడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, తమ ప్రాధాన్యతను తగ్గించాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. దక్షిణాదిలో తమ పార్టీ పెద్దగా ప్రాతినిధ్యం లేదనే అక్కసుతోనే బీజేపీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీసుకోవాలని చూస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదుర్కొనేందుకు ఏఐసీసీ అధిష్ఠానం ఇప్పటికే సూత్రప్రా యంగా అంగీకరించిందని స్పష్టం చేసిందన్నారు. అధిష్టానం అనుమతి తీసుకుని తాను చెన్నైలో జరుగనున్న సమావేశానికి హాజరవుతానని తేల్చి చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజ నపై తెలంగాణలోనూ అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని, ఈ మేరకు అన్ని పార్టీల నేతలను సమావేశానికి ఆహ్వానిస్తామని వెల్లడించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సైతం ఆహ్వానిస్తామని, ఆయన సమావేశానికి హాజరై అఖిల పక్ష నేతల అభిప్రాయాలను కేంద్రానికి నివేదించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా దక్షిణాది రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం పోరాడాల్సిన తరుణం వచ్చిందని అభిప్రాయపడ్డారు. సీఎంను కలిసిన వారిలో డీఎంకే పార్లమెంటరీ పార్టీ నేత కనిమొళి, ఆ పార్టీ ఎంపీలు ఏ రాజా, ఎన్ఆర్ ఇళంగో, కళానిధి వీరస్వామి, అరుణ్ నెహ్రూ తదితరులున్నారు.

## ఇదే మా సవాల్.. మీ సవాల్‌కు మేము కూడా సిద్ధమే!





**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఇవ్వాల్సిన నిధులపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణాకు కేంద్రం అన్యాయం చేస్తుందని, రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులను సైతం ఇవ్వడం లేదని విమర్శించారు. దీనిపై ఎవరైనా చర్చకు వస్తారేమో రండి.. అంటూ రాష్ట్ర బీజేపీ నాయకులకు పొన్నం సవాల్ విసిరారు. తెలంగాణ శాసనసభలో బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి.. మంత్రి పొన్నం ప్రభాకర్ ల మధ్య ఇదే అంశంపై తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలోనే బీజేపీ నాయకులు చర్చకు రావాలంటూ పొన్నం సవాల్ చేశారు. పొన్నం ప్రభాకర్ సవాల్ ను స్వీకరిస్తున్నా అంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ' పొన్నం ప్రభాకర్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం ద్వారా జరుగుతున్నాయి. కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన నిధులపై చర్చ జరపాలని మేము కూడా డిమాండ్ చేస్తున్నాం' అని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సూచించిన ఆస్ట్రియాలోని ఏటీ & ఎస్ గ్లోబల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : అభివృద్ధి చెందుతున్న అధునాతన సాంకేతికతలను వర్ధమాన ఇంజనీర్లు అందిపుచ్చుకోవాలని ఆస్ట్రియాలోని ఏటీ అండ్ ఎస్ ఏజీలో అప్లికేషన్ ఇంజనీరింగ్ గ్లోబల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్ మొక్కపాటి సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'అధునాతన సెమీకండక్టర్ ప్యాకేజింగ్ టెక్నిక్స్'పై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. టూడీ, త్రీడీ, అభివృద్ధి చెందుతున్న ఫోర్ డీ ప్యాకేజింగ్ తో సహా సెమీకండక్టర్ ప్యాకేజింగ్ టెక్నాలజీలలో తాజా పురోగతుల గురించి డాక్టర్ మొక్కపాటి విలువైన సమాచారాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఫోర్ డీ పరిజ్ఞానం లోని మడత లేదా వంపు ద్వారా అన్ని భాగాలకు విద్యుత్ కనెక్టివిటీని పెంచుతుందన్నారు. బాల్ గ్రిడ్ అర్రే, చిప్ స్కేల్ ప్యాకేజీ, కోర్ లెస్ ప్యాకేజింగ్ వంటి ఆధునిక ప్యాకేజింగ్ నిర్మాణాలలో ఉపయోగించే అధునాతన బిల్డ్-అప్ మెటీరియల్ లకు పెరుగుతున్న డిమాండ్ ను ఆయన వివరించారు. ప్యాకేజింగ్ పనితీరును మెరుగుపరచడానికి ఫైన్ లైన్, స్పేస్, ఫైన్ వయా పిచ్, క్యూరింగ్, రీఫ్లో సమయంలో తక్కువ వార్ ఫేజ్, అధిక ఇన్సులేషన్ విశ్వసనీయత వంటి కీలక అంశాలను డాక్టర్ మొక్కపాటి వివరించారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, డాక్టర్ మొక్కపాటి అధునాతన ప్యాకేజింగ్, ఐసీ సబ్ స్ట్రేట్ లలో ఆవిష్కరణలను చర్చించారు. సెమీకండక్టర్ టెక్నాలజీలోని ప్రధాన ధోరణులపై కూడా ఆయన ప్రసంగించారు. కీలకమైన సాంకేతికాంశాలు, సెమీకండక్టర్ తయారు చేసే ప్రముఖ పరిశ్రమలు, సెమీకండక్టర్ వాల్యూ చెయిన్ పై కృత్రిమ మేధస్సు ప్రభావం పెరగడాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.

ఈ ఉపన్యాసం హై-ఫెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ (హెచ్ పీసీ) వెనుక ఉన్న ఆర్కిటెక్చర్, భవిష్యత్ ఆవిష్కరణలను నడిపించే సెమీకండక్టర్ చిప్ లతో సహా ముఖ్యమైన పరిశ్రమ మార్పులను డాక్టర్ మొక్కపాటి వివరించారు. భారతదేశంలో విస్తరిస్తున్న సెమీకండక్టర్ తయారీ రంగంపై విలువైన సమాచారాన్ని అందించారు. మైక్రోన్, రెనెసాస్, స్టార్స్, కేన్స్ టెక్నాలజీ, టాటా-పీఎస్ఎంసీ, అదానీ-టవర్ సెమీకండక్టర్ వంటి కంపెనీల కీలక ప్రాజెక్టులను ఆయన ప్రస్తావించారు. విద్యార్థులను ప్రశ్నలడగమని ప్రోత్సహిస్తూ, వాటికి డాక్టర్ మొక్కపాటి సందర్భోచిత జవాబులిచ్చారు.

ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి, కార్యక్రమ నిర్వాహకుడు ప్రొఫెసర్ ఎం.ప్రశాంత రెడ్డి అతిథిని సత్కరించి, ఆయన అమూల్యమైన సమయాన్ని గీతం విద్యార్థుల కోసం కేటాయించి, అధునాతన సాంకేతికతపై అవగాహన పెంచినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### ప్రకృతి ఒడిలో సృజనకు పదును

దుర్గం చెరువు వద్ద చార్ కోల్ కార్యశాల నిర్వహించిన గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ప్రశాంతమైన ప్రకృతిలో మనస్సు ప్రశాంతంగా ఉండడమే గాక అటు భావుకతతో పాటు ఇటు సృజనాత్మకత పెల్లుబకడం సహజం. ఆ నేపథ్యాన్ని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ తనకు అనుకూలంగా మలచుకుంటూ, దుర్గం చెరువు సమీపంలోని పచ్చని అందాలు, చల్లని మలయమారుతాల మధ్య 'బ్లాంక్ కాన్వాస్ నుంచి మాస్టర్ పీస్ వరకు' అనే ఇతివృత్తంతో ఒక కార్యశాల నిర్వహించింది. ఇందులో బాలల నుంచి వయోజనుల వరకు, అన్ని వయస్సుల వారు పాల్గొని, తమ సృజనాత్మకతకు పదును పెట్టారు. ఈ కార్యశాల ఉల్లాసభరితమైన, సృజనాత్మక వాతావరణంలో సాగింది. పెయింగ్ వేయడాన్ని నేర్చుకోవడం ఆరంభించిన వారి నుంచి అనుభవజ్ఞులైన కళాకారుల వరకు అందరూ తరలివచ్చి, చార్ కోల్ డ్రాయింగ్ పట్ల తమ ప్రేమను ప్రదర్శించారు. వారి ఉత్సాహం, ప్రతిభ ఈ కార్యక్రమాన్ని చాలా ప్రత్యేకంగా చేసింది. గీతం అధ్యాపకుల నుంచి వారికి తగిన మార్గదర్శనం లభించడమే గాక, వారి కళాత్మక ప్రతిభను అన్వేషించడంలో సహాయపడింది. ఈ కళాత్మక సాహసయాత్రలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి కార్యశాలలు మున్ముందు మరిన్ని జరుపుకుందామని, అందుకు అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



## హోలీ పండుగ రోజున అంక్షలు వీధించవద్దని హైదరాబాద్ సి.పికి వినతి పత్రం అందించిన బీజేపీ నాయకులు

జూబ్లీహిల్స్ 13 మార్చ్ (వాయిస్ టుడే): గురువారం రోజున హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి అన్న హైదరాబాద్ కమిషనర్ సివి ఆనంద్ గారికి ఒక వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం హిందువుల పండుగల మీద ఆంక్షలు విధించవద్దు మరియు హోలీ పండుగ ఎంతో ఆనందంగా జరుపుకునే ఫెస్టివల్ కాబట్టి ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రశాంతంగా జరపాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమానికి గౌతమ్ రావు., కృష్ణ గౌడ్., ప్రేమ్., గంగరాజు, రాహుల్ చంద్ర. సుప్రియ మరియు ఇతర బిజెపి సీనియర్ నాయకులు వివిధ అసెంబ్లీ నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందు ఏర్పాటు

జూబ్లీహిల్స్ 13 మార్చ్( వాయిస్ టుడే): రంజాన్ మాసం సందర్భంగ బోరబండ కార్పొరేటర్. జిహెచ్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ఎంఢి బాబా ఫసియుద్దీన్ గారి సతీమణి హబీబా సుల్తానా , బోరబండ లోని మధుర నగర్ లొని జావీద్ గారు నిర్వహించిన ఇఫ్తార్ దావత్ కు హాజరు అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెట్టి దేవెందర్, ముత్యాల మహేష్, ఖాన్ సాబ్, ప్రతాప్, తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు జామెంట్రీ బాక్స్ పంపిణీ చేసిన నీలం మధు యువసేన సభ్యులు మన్నె ప్రశాంత్ ముదిరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పటాన్చెరు మండలం రుద్రారం గ్రామంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ రేపు జరగబోయే పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ మరియు రాసుకోవడానికి పెన్నులు జామెంట్రీ బాక్స్ లు సంబంధించిన వస్తువులు రుద్రారం నీలం మధు ముదిరాజ్ యువసేన సభ్యులు మన్నె ప్రశాంత్ మరియు యువసేన సభ్యులు పంపిణీ చేపట్టారు అనంతరం విద్యార్థులు నీలం మధు ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీలం మధు ముదిరాజ్ యువసేన సభ్యులు మన్నె ప్రశాంత్, ప్రసన్నకుమార్, చిన్నరాజు, హరిశంకర్,వినయ్, అంజి, ఆనంద్, సతీష్, గణేష్, మరియు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## హోలీ, రంజాన్ పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని శాంతి సమావేశం

### పటాన్ చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి సమావేశ కార్యక్రమాన్ని మీడియా సమావేశం నిర్వహించిన డిఎస్పి రవీందర్ రెడ్డి, కార్యక్రమానికి పటాన్ చేరు సిఐ వినాయక్ రెడ్డి, అమీన్ పూర్ సిఐ నరేష్, బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి, ఎస్సైలు లక్ష్మారెడ్డి,మహేశ్వర్ రెడ్డి, నాగలక్ష్మి, సుభాష్ ఇరువురు హాజరయ్యారు, అనంతరం వారు మాట్లాడుతూ... హోలీ, రంజాన్ పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ప్రజలందరూ సహకరించాలని, ఏదైనా సమస్య ఉంటే సోషల్ మీడియాలో వైరల్ చేయకుండా పోలీసులను నేరుగా సంప్రదించాలని అన్నారు. ప్రజలందరూ పండగలను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, నిర్వహించుకోవాలని ఇదే నెలలో రంజాన్ పండగ ఉపవాసాల సందర్భంగా ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా పండగను జరుపుకోవాలని, హోలీ పండుగ రోజున మజీద్ ల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని,. ముఖ్యంగా యువత మద్యం సేవించి, వాహనాలను నడపడం లాంటివి చేయకూడదు, ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హోలీ పండగ అనంతరం చెరువులలో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని, ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని కులమత సంఘాల యువకులు ఉన్నత పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## ఇస్నాపూర్ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మొల్లమాంబ నూతన విగ్రహ ఆవిష్కరణ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పటాన్ చెరువు నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీలో కుమ్మరి అధ్యక్షులు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కుమ్మరి ఆడపడుచు శ్రీ మొల్ల మాంబ జయంతి సందర్భంగా నూతన విగ్రహ ఆవిష్కరణ చేశారు, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం, మాజీ ఎంపీటీసీలు అంజిరెడ్డి, గడ్డం శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి ఇరువురు విచ్చేసి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం ఇరువురు మాట్లాడుతూ కుమ్మర ఆడపడుచు శ్రీ మోల్లమాంబ 585 వ జన్మదినం సందర్భంగా ఇస్నాపూర్ గ్రామంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టారు, మన అందరికీ ఒక విషయం తెలియాలి రామాయణం చరిత్ర సంస్కృతంలో నుండి తెలుగులో అనువదించిన మొట్టమొదటి మహిళా కవి కుమ్మర ఆడపడుచు శ్రీమొల్ల మాంబ దేవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, మండల కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షుడు నాగరాజు, జనరల్ సెక్రటరీ కుమ్మరి శివకుమార్, కోశాధికారి కుమ్మరి శ్రీను, కుమ్మరి సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## చిల్కానగర్ డివిజన్లోని అన్ని గ్రేవీయార్డ్లకు పార్కులకు నిధులు కేటాయిస్తాం

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిల్కానగర్ డివిజన్లోని అన్ని గ్రేవీయార్డ్ లకు, పార్కులకు, నిధులు కేటాయిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్ లో నీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ పార్కులో కాంపౌండ్ వాల్ పెయింటింగ్, బెంచీలు, గార్డెన్ గ్రాసింగ్, గజాల ఏర్పాటు కు శంకుస్థాపన చేయడం జరిగింది.అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి గ్రేవ్ యార్డ్ లో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్, గ్రేవ్ యార్డ్ ఫ్లోరింగ్ స్టోర్ రూమ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లోని అన్ని పార్కులకు, గ్రేవ్ యార్డ్ ల మౌలిక సదుపాయాల కొరకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని కొనియాడారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో అన్ని గ్రేవ్ యార్డ్ ల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని, డివిజన్లోని అన్ని పార్కులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పార్కుల అభివృద్ధి మరియు ఓపెన్ జిమ్ ల ఏర్పాటు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బాలాజీ ఎంక్ల్యూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కుమ్మరి సంఘం అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యులు డివిజన్ మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జర్నలిస్టు పల్లె రవిని పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి) :- ప్రమాదవశాత్తు జారిపడిన ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు నేత పల్లె రవికుమార్ ను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు పరామర్శించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,పిల్లి రాంచందర్ తదితరులు గురువారం ఎల్బీ నగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు పల్లె రవిని పలకరించి ప్రమాదం జరిగిన పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. మూడు రోజుల క్రితం ఉన్నట్టుండి హఠాత్తుగా కళ్ళు తిరిగి కిందపడిపోవడంతో కుడికాలు మడమ వద్ద ఎముక విరిగిందని, వెంటనే శస్త్రచికిత్స చేయించుకున్నానని చెప్పారు. ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నానని,నెల రోజుల పాటు విశ్రాంతి అవసరమని డాక్టర్లు చెప్పారని అన్నారు.

## డ్రైనేజ్ బ్లాక్ సమస్యను పర్యవేక్షిస్తున్న డి ఈ శివకుమార్



రాజేంద్ర నగర్ 13 మార్చ్(వాయిస్ టుడే): మణికొండ మున్సిపాలిటీ 19వ వార్డులోని శ్రీరాంనగర్ కాలనీలో డ్రైనేజ్ బ్లాక్ కావడంతో మున్సిపాలిటీ డీ ఈ శివ సాయితో కలిసి పర్యవేక్షిస్తున్న మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి

## ఉప్పల్ లక్ష్మీ నారాయణ కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### హాజరైన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్‌లోని లక్ష్మీనారాయణ కాలనీ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారు హాజరయ్యారు. కాలనీల్లోని మహిళలందరూ ఒక చోటకి చేరుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. లక్ష్మీనారాయణ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లూకాస్ అద్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రావు,వెంకట్ రెడ్డి,మధు బాబు,సురేందర్ రెడ్డి,చిన్నా రెడ్డి, నాగరాజ్,శ్రీధర్,ప్రసాద్,పూర్ణచంద్రా రెడ్డి,మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, ప్రతిభ,లక్ష్మి పుష్ప,పుష్పలత, సత్యవతి, శ్వేత, స్వాతి,అనురాధ, భార్గవి,పార్వతి పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సరిహద్దు బోర్డులు ఏర్పాటు

కూకట్ పల్లి : మార్చ్ 13(వాయిస్ టుడే) బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ప్రజల సౌకర్యార్థం, స్థానికులకు పోలీస్ స్టేషన్ సరిహద్దుల గురించి అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో బాలానగర్ సిఐ నరసింహ రాజు పోలీసు స్టేషన్ అధికార పరిధిలను సూచించే బోర్డులను ఏర్పాటు చేశారు. గురువారం, బాలానగర్ ఏసీపీ హనుమంతరావు చేతుల మీదుగా ఐడిపిఎల్ కూడలిలో ఈ బోర్డులను ప్రజల అవసరార్థం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాంనారాయణ, సరళ, ఏఎస్ఐ ప్రభాకర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతరావు మాట్లాడుతూ, "ఈ బోర్డుల ఏర్పాటుతో ప్రజలకు తమ ప్రాంతం ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందో తెలుస్తుంది. దీనివల్ల వారు తమ సమస్యలను సంబంధిత పోలీస్ స్టేషన్లో త్వరగా పరిష్కరించుకోవచ్చు" అని అన్నారు. అనంతరం సిఐ నరసింహరాజు మాట్లాడుతూ, "ప్రజలకు పోలీస్ స్టేషన్ పరిధి గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. దీనివల్ల నేరాలు తగ్గుతాయి మరియు ప్రజలకు పోలీసులకు మధ్య సంబంధాలు మెరుగుపడతాయి" అని పేర్కొన్నారు. ఈ బోర్డులపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలు, వీధులు మరియు కూడళ్ల వివరాలతోపాటు పోలీస్ స్టేషన్, అధికారుల ఫోన్ నెంబర్లు సమకూర్చమన్నారు. ఈ బోర్డులు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వ్యాపారులు మరియు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 13(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ బహదూర్ పల్లి ఎంఎం గార్డెన్ లో జరిగిన నిర్జోగి పద్మ కుమారుని రీసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో యువ నాయకులు రావుల తేజ మరియు ప్రగతి నగర్ యువ నాయకులు తేజశ్ వర్మ పుట్టినరోజు

కుత్బుల్లాపూర్ మార్చ్ 14(వాయిస్ టుడే): 130 డివిజన్ సుభాష్ నగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్ పటేల్, 129 డివిజన్ యువ నాయకులు రావుల తేజ మరియు ప్రగతి నగర్ యువ నాయకులు తేజశ్ వర్మ పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. అనంతరం హన్మాంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురువ రెడ్డి, సంజీవ రెడ్డి, సత్తి రెడ్డి, నాగి రెడ్డి, భాస్కర్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు లాయక్, అజయ్, గఫ్ఫార్, చారి, కరణ్, యూసుఫ్, నాగేంద్ర, రామ్, అంజి రెడ్డి, మహేష్, ఖాజా, వర్మ, హరి, శ్యామ్, రబిన్, వెంకట్ పాల్గొన్నారు.



## గాణగాపూర్‌లో శృంగేరి పీఠాధిపతి స్వాగత కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ మార్చ్ 13(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి గాణగాపూర్ మఠం యొక్క పూజారి నగేష్ బట్ ఆధ్వర్యంలో గాణగాపూర్ లో శృంగేరి పీఠాధిపతి స్వాగత కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి సప్పటి శ్రీనివాస్ మరియు వారి మిత్రబృందం.

## అపోలోలో ఉచిత పిల్లల గుండె వ్యాధుల వైద్య శిబిరం ప్రారంభం

- ఈ శిబిరంలో ఉచితంగా వైద్య సేవలు
- పేద పిల్లలకు అధునాతన గుండె చికిత్సలే లక్ష్యం



అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ హాస్పిటల్స్ (ఏఐఎంఎస్ఆర్), హైదరాబాద్, రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమ (ఆర్ బీ ఎస్ కె), హైదరా బాద్ జిల్లా ఆధ్వర్యంలో అపోలో మెడికల్ కాలేజ్ హాస్పిటల్, జూబ్లీ హిల్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత పిల్లల గుండె వ్యాధుల వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ శిబిరంలో గుండె సంబంధిత సమస్యలతో ఉన్న పిల్లల కు ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ హాస్పిటల్స్ ఉచి తంగా ఈ శిబిరాన్ని నిర్వహించడం ప్రశంసనీయం అన్నారు. రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యాక్రమ్ పిల్లలలో పుట్టుకతో వచ్చే వైకల్యాలకు తగిన చికిత్స అందించే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. ఈ పిల్లల్లో చాలా మంది సామాన్య కుటుంబాలకు చెందిన వారన్నారు. ఖరీదైన చికిత్స వారికి కష్టం అన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు అపోలో ఈ సేవలను అందిస్తుండటం అభినందనీ యం అన్నారు. ఈ శిబిరంలో స్క్రీనింగ్ నిర్వహిస్తున్నారన్నారు. అవసరమైన వారికి సహాయం చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి చర్యలు పిల్లల జీవితాల్లో కొత్త ఆశలు నింపుతాయన్నారు. తమవంతుగా సమాజానికి తిరిగి ఇవ్వడంలోనూ పిల్లలకు కొత్త జీవితాన్ని ఇవ్వడంలోనూ ఇతర కార్పొరేట్ హాస్పిటల్‌కు ఇది ఆదర్శంగా ఉంటుందన్నారు.



## హౌసింగ్ బోర్డు కాలనీ సమస్యలు పరిష్కరించేందుకు మంత్రి దృష్టికి తీసుకెళ్తా...

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, మార్చ్ 13(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ ఫోర్త్ ఫేస్ వెంచర్ 2 కి సంబంధించి ఫైనల్ కాస్ట్, అధిక వడ్డీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు నివాసితులు గురువారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ను, జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫోర్త్ ఫేస్ వెంచర్ 2 లోని ఫ్లాట్స్ కు హౌసింగ్ బోర్డ్ అధికారులు ఫైనల్ కాస్ట్ విషయంలో అధికంగా రేటు నిర్ణయిస్తున్నారని, ఈ నేపథ్యంలో వడ్డీ సైతం అధికంగా వేస్తూ తమను ఆందోళనకు గురి చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని రమేష్ కు వారు విజ్ఞాపన పత్రం అందజేశారు. దీనిపై రమేష్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను మంత్రి దృష్టికి అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని బాధితులకు హామీ ఇచ్చారు. దీంతో నివాసితులు హర్షం వ్యక్తం చేశారు.



## ఎస్సీ వర్గీకరణ రేవంత్ రెడ్డి బాధ్యత

జూబ్లీహిల్స్.. 13 మార్చ్( వాయిస్ టుడే ): యూసుఫ్ గూడ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేయాల్సిన నైతిక బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపై ఉన్నదని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడానికి మాదిగలే కారణమని అనేక సార్లు రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. వర్గీకరణ చేసి ఆ ఋణం తీర్చుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు .రామకృష్ణ మాదిగ. పురుషోత్తం. మాదిగ మహేందర్ మాదిగ.. సై మదిగా.. మతారి కృష్ణ మాదిగ.చిన్న మాదిగ.. సతీష్ మాదిగ శివ మాదిగ. సుమ రాజు మాదిగ. పారశురామ్ మాదిగ. భవానీ రాజు మాదిగ.. అశోక్ మాదిగ ఇతరులు పాల్గున్నారు

## హైదర్ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శన

- విద్యార్థుల ప్రతిభకు కార్పొరేటర్ ప్రశంసలు

కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



శేరిలింగంపల్లి, మార్చ్13(వాయిస్ టుడే) : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో గురువారం వైభవంగా విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను 123 - హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సందర్శించి విద్యార్థుల ప్రతిభను, నైపుణ్యాన్ని కొనియాడారు. ఈ నేపథ్యంలో వివిధ అంశాలపై విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలు, ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి, సాంకేతిక ఆవిష్కరణలు, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఇంజనీర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారి ప్రతిభను మరింత మెరుగుపరచవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కుమార్ ప్రిన్సిపాల్, విద్యార్థులు, మరియు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపైన జోనల్ కమిషనర్‌ను కలిసిన కూకట్‌పల్లి శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు

కూకట్ పల్లి, మార్చ్13(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు మరియు మాజీ కార్పొరేటర్ల బృందం అందరు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి కూకట్ పల్లి నియోజకవర్గంలోని డివిజన్లలో నెలకొన్న ప్రజా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సిసి రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్, పార్కులు, గ్రేవ్ యార్డ్స్, వీధి దీపాలు తదితర మౌలిక వసతులపై చర్చింగా జోనల్ కమిషనర్ స్పందించారు. అనంతరం బాలాజీనగర్ డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్ గౌడ్, కెపిహెచ్బి కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు, అల్లాపూర్ కార్పొరేటర్ సభిహా గౌసుద్దీన్, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజా దేవి, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, బాబురావు, గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్న చిత్రాలను కూడా ప్రేక్షకులు ఆదరించాలి

### సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని

చిన్న చిత్రాలను కూడా ప్రేక్షకులు ఆదరించాలని మాజీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన కార్యాలయంలో జాగృతి మూవీ మేకర్స్ బ్యానర్ పై వరుణ్ సందేశ్, మధులిక జంటగా ఆర్యన్ సుభాన్ దర్శకత్వంలో నిర్మించిన కానిస్టేబుల్ చిత్రం లోని మేఘం కురిసింది అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ లో పోలీసు శాఖ పాత్ర ప్రధానమైనదని పేర్కొన్నారు పోలీసు శాఖలో కానిస్టేబుల్ విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులు, కుటుంబ నేపథ్యం, సస్పెన్స్, థ్రిల్లర్ తో నిర్మించిన చిత్రం విజయవంతం కావాలని, ప్రేక్షకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. భారీ బడ్జెట్ తో నిర్మించే ప్యాన్ ఇండియా చిత్రాలలో కొన్ని మాత్రమే విజయవంతంగా ప్రదర్శించబడుతున్నాయని పేర్కొన్నారు. సినీ పరిశ్రమలో తాము కూడా రాణించాలనే లక్ష్యంతో కొత్త నటీనటులు వస్తున్నారని, వారిని ప్రోత్సహించాలని అన్నారు. సందేశాత్మక చిత్రాలను తెలుగు ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని అన్నారు. దేశంలోనే హైదరాబాద్ నగరం సినీ హబ్ గా మారిందని చెప్పారు. చిత్ర నటీనటులు, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, చిత్ర హీరో వరుణ్ సందేశ్, హీరోయిన్ మధులిక, డైరెక్టర్ ఆర్యన్ సుభాన్, నిర్మాత బలగం జగదీష్, బి ఆర్ ఎస్ నాయకులు జగ్గయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.





# ట్రాఫిక్ అవగాహనతో ప్రమాదాల నివారణ

## కలక్టర్ పమేలా సత్పతి

తిమ్మాపూర్, మార్చి 13 (వాయిస్ టుడే): ట్రాఫిక్ పార్కు సందర్శించడం ద్వారా పిల్లలకు అవగాహనతో పాటు ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. తిమ్మాపూర్ లోని రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో గల పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పార్కులో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ పట్ల పిల్లలకు అవగాహన కలిగించే అన్ని రకాల బోర్డులు, గుర్తులు, సిగ్నల్స్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. నమూనా ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి అక్కడ అప్రమత్తత కోసం తీసుకోవాల్సిన చర్యలు వివరించే బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల విద్యార్థులు ట్రాఫిక్ పార్కు సందర్శించేలా చూడాలని తెలిపారు. చిన్నప్పటి నుండే ట్రాఫిక్ అవగాహన వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ట్రాఫిక్ పార్క్ లో ఏర్పాటు చేసిన ప్రతి గుర్తు గురించి పిల్లలకు వివరించాలని అన్నారు. పార్కు డివైడర్లలో పూల మొక్కలు నాటించాలని సూచించారు. పార్కు సందర్శించేందుకు వచ్చిన పాఠశాల విద్యార్థులను పలకరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఇక్కడ ఉన్న క్యాంటీన్ ని పరిశీలించారు. స్వశక్తి కేంద్రాల ద్వారా ఈ క్యాంటీన్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం, డిటివో శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవికుమార్, తహసిల్దార్ విజయ్, ఎంపీడీవో విజయ్ కుమార్ పాల్గొన్నారు.




## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల వల్ల ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

### ప్రముఖ రచయిత, గాయకుడు దిండిగాల రవికుమార్

రామడుగు, మార్చి 13 (వాయిస్ టుడే): మ్యాక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో కేలోత్సవ్-2కే25(పాఠశాల క్రీడల పోటీలు)నిర్వహించిన క్రీడల్లో విజేతలైన రామడుగు యం.పి.పి.యస్, జడ్పి.ఎచ్.ఎస్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థలకు బహుమతులు, క్రీడా సామాగ్రిని అందజేశారు. పదవ తరగతి పరిక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు రైటింగ్ ప్యాడు, కంపాక్స్ సెట్లు అందించి శుభాకాంక్షలు చెప్పారు. క్రీడల్లో రాణించిన విద్యార్తులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందించారు. ఈ క్రీడలను పది రోజుల పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత, గాయకులు దిండిగాల రవిందర్ పాల్గొని మాట్లుడుతూ ఆధునిక ప్రపంచంలో లక్ష్య సాధనకు ఏకగ్రత, అంకిత భావంతో పాటు శారీరక ఆరోగ్యం అత్యంత అవసరమని, నిత్యం ఒత్తిడితో కూడిన నేటి సమాజంలో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని ప్రతి విద్యార్థిని, విద్యార్థి క్రమశిక్షణ అలవర్చుకుని మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకి మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సుచించారు. ఇంత ఘనంగా నిర్వహించిన మాక్స్ ఫౌండేషన్, రైజింగ్ సన్ యూత్ క్లబ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ వేణుకుమార్, రామడుగు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. పద్మజ, ఎంపీపీస్ ప్రధానోపాధ్యాయులు ఎం రత్నాకర్ రెడ్డి, మాక్స్ అకాడమీ డైరెక్టర్ యం. మహేష్ కుమార్, రైజింగ్ సన్ యూత్ అధ్యక్షులు గజ్జెల అశోక్, యువజన అవార్డు గ్రహీత, నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవ సామాజిక న్యాయం చేంజ్ ఫర్ ఇండియా సంఘం అధ్యక్షులు జట్టిపల్లి అనిల్, ఉపాధ్యక్షులు తడగొండ ప్రవీణ్, మాచర్ల దివ్య కుమార్, మనోజ్, సురేష్, నవీన్, మహేష్, దిలీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 52 వార్షికోత్సవం

**మహిళల తోటే విద్యకు ప్రాధాన్యత – భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు, విద్య ఎంతో అవసరం!!**

**అప్పాల ప్రసాద్ సామాజిక సమరసత రాష్ట్ర ప్రముఖ్**



జమ్మికుంట మార్చ్ 13 (వాయిస్ టుడే): పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 52 వార్షికోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి అప్పల ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని వారి పాత్రను విద్య వైపు మళ్లిస్తే దేశం పురోగతి చెందుతుందని అందుకే విద్య పై మహిళలు ముఖ్యపాత్ర పోషించే విధంగా ఆచార్యులు సంపర్కం చేయాలని వారిని తరగతుల వారీగా కుటుంబ సమావేశం నిర్వహించాలని అప్పుడే భారతదేశం గురు స్థానంలో ఉంటుందని , జిజియాబాయ్ శివాజీకి చిన్నతనంలోనే విద్యతో పాటు సంస్కారం నేర్పినందుకే (మరాఠా) హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించాడని మన పిల్లలు కూడా దేశ భవిష్యత్తు నిర్ణయించే విధంగా తల్లిదండ్రులే విద్యార్థులను ప్రోత్సహించాలని అప్పుడే భారతదేశం బాగుపడుతుందని వారన్నారు.

చిన్నారి విద్యార్థులచే చెక్కభజన, కోలాటం, యోగ్చప్, పిరమిడ్స్ మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మంతెన హేమలత, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, శీలం శ్రీనివాస్, ముక్కశివకుమార్ పట్టణ సీఐ వరగంటి రవి, వ్యవస్థాపక ప్రధాన ఆచార్యులు పూజారి సాంబయ్య , డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తెల్ల రాజమౌళి , ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల రాజయ్య, సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి ,ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి కార్యదర్శి దాసరి రవీందర్, శ్రీలా జయప్రకాష్, బచ్చు శివ కుమార్ , రావికంటి నీలకంఠం , కేతపల్లి మాధవరెడ్డి, బుర్ర శివయ్య, తుమ్మ మోహన్రావు, చదువు కిరణ్, ప్రధాన ఆచార్యులు గుడికందుల సుదర్శన్ మరియు ఆచార్యుల బృందం పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హౌస్ అరెస్ట్

### ప్రజల తరుపున ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు

చొప్పదండి, మార్చి 13 (వాయిస్ టుడే): ఎండిపోతున్న పంట పొలాలకు వెంటనే నీటిని విడుదల చేయాలని నిరసన తెలియజేస్తే దౌర్జన్యంగా అరెస్టులు చేయడం దారుణం అని చొప్పదండి మాజీ ఎంఎల్ఏ సుంకే రవిశంకర్ ప్రభుత్వాన్ని విమర్శించారు. చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండల కేంద్రంలో గత 20 రోజులుగా రైతులు కెనాల్ కలువ ద్వారా నీటిని వదలాలని బాధ పడుతున్న పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే రైతుల గోస పడుతున్న నిర్లక్షం చేయడం వాళ్ళ రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆధ్వర్యంలో గంగాధర చౌరస్తాలో ధర్నా చేపట్టి ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి వెంటనే నీటిని విడుదల చేయాలని నిరసన తెలియజేశారు.

# హోలీ పండుగను సురక్షితంగా,బాద్యతతో జరుపుకుందాం

## కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్

కరీంనగర్, మార్చి 13 (వాయిస్ టుడే): హోలీ పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా జరుపుకోవాలని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ ఒక ప్రకటనలో సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ తరఫున కొన్ని మార్గదర్శకాలను జారీచేశారు. ఆయన మాట్లాడుతూ చర్మానికి మరియు పర్యావరణానికి హానికరం కాని సహజ రంగులను మాత్రమే ఉపయోగించండి. నీటి బెలూన్లు, గాజు పొడి కలిపిన రంగులు వాడరాదు. ఎవరైనా తమ అనుమతి లేకుండా బలవంతంగా రంగులు వేయడం, శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచేయడం నేరంగా పరిగణించబడుతుంది. పరస్పర గౌరవంతో పండుగను జరుపుకుందాం. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం మరియు చట్టవిరుద్ధం. ఇది ద్విచక్ర వాహనాలు, కార్లు నడిపేవారికి కూడా వర్తిస్తుంది. మీ



అజాగ్రత్త కారణంగా ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దు. బహిరంగ ప్రదేశాల్లో అసభ్యంగా ప్రవర్తించడం, ఇతరులను ఇబ్బంది పెట్టడం, మద్యం మత్తులో అల్లర్లు చేయడం నిషేధం. శాంతి, సౌహార్దత వాతావరణంలో పండుగను జరుపుకోవాలి. హోలీ అనంతరం నదులు, చెరువులు, కుంటలు వద్ద స్నానం చేయడం ప్రమాదకరం. గతంలో ఇటువంటి ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో, వీలైనంతవరకు అలాంటి ప్రదేశాలకు వెళ్లకుండా జాగ్రత్తపడండి.

ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో సంభవించిన 100 నంబర్‌కు కాల్ చేయండి లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు తీవ్రంగా పరిగణించబడతాయి. పండుగ ఉల్లాసంగా జరుపుకోవడం సహజమే, కానీ ఇతరుల భద్రతను, హక్కులను గౌరవించాలి. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలకైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అందరూ ప్రేమ, ఐక్యత, సంతోషంతో హోలీ జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాం. ఈ హోలీ పండుగ మీ జీవితంలో ఆనందం, ఐక్యత, శాంతి, మరియు సమృద్ధిని తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నామని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ పేర్కొన్నారు.

## మదీనా షాపింగ్ కాంప్లెక్స్ అద్దె బకాయిలను చెల్లించకుంటే ముట్టడి కార్యక్రమం చేపడతాం

**అద్దె వసూలు చేయడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం**

**ఎస్ ఏ మోసిన్, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్**




కరీంనగర్, మార్చి 13 (వాయిస్ టుడే): నగరంలోని నడిబొడ్డున ఉన్న మదీనా షాపింగ్ కాంప్లెక్స్ కరీంనగర్ షెటర్లకు సంబంధించిన సంబంధిత బకాయిలను వసూలు చేయడంలో వక్ఫ్ బోర్డ్ అధికారులు విపలమయ్యారని మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంతో షట్టర్ల అద్దె బకాయిలను వసూలు చేయడంలో వక్ఫ్ బోర్డ్ అధికారులు నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. అధికారుల వైఖరికి నిరసన చేపడుతామన్నారు షట్టర్లలో అద్దెకు ఉంటున్న కిరాయిదారులు సైతం సరైన సమయంలో అద్దెలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. మదీనా షాపింగ్ కాంప్లెక్స్ షట్టర్ నెంబరు 26, 27 పవన్ అప్లైయన్స్ యజమాని రవి పేరున 622.5 చదరపు మీటర్లు గల షెటర్ నుంచి వక్ఫ్ బోర్డుకు రూపాయలు 25,44,350 చెల్లించాల్సి ఉండగా నోటీసు ఇచ్చారన్నారు. చోద్యం ఏమిటంటే నోటీసు జారీ చేసి సుమారు రెండు సంవత్సరాలు గడిచిన నేటి వరకు షట్టర్ కిరాయి దారు నుండి బకాయిలును చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోకపోవడం బకాయిదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోలేదు అన్నారు. మదీనా షాపింగ్ కాంప్లెక్స్ కరీంనగర్ షట్టర్ల యజమాని దగ్గర నుంచి కిరాయి బకాయి వెంటనే వసూలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ విషయం గురించి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ దృష్టికి త్వరలో తీసుకు వెళ్తాం, అదేవిధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తాం అన్నారు. పవన్ అప్లైయన్స్ యజమాని రవికుమార్ షెట్టర్ ముందు ధర్నా కార్యక్రమం చేస్తామని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ సమావేశంలో నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అహమ్మద్ అలీ, హాజీ, ఇమ్రాన్, కరీం, ఆసిఫ్, మాజీద్, సాదిక్, ఆరిఫ్ ఖాన్, షాకీర్, పాల్గొన్నారు.



## పట్టణంలో మైనర్లు వాహనాల నడుపుతే కఠిన చర్యలు

**తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**ట్రాఫిక్ సీఐ కరిముల్ల ఖాన్**

కరీంనగర్, మార్చి 13 (వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను మరింత కట్టుదిట్టం చేస్తూ, గీత భవన్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మైనర్లు నడుపుతున్న ద్విచక్ర వాహనాలను గుర్తించిన ట్రాఫిక్ సీఐ కరిముల్ల ఖాన్ వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనర్లు వాహనాలు నడపడం వారి భద్రతకు పెనుముప్పుగా మారుతున్నదని, తల్లిదండ్రులు ఈ విషయంలో మరింత జాగ్రత్త వహించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని, మైనర్ బాలురు వాహనాలు నడిపితే కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు తరచుగా నిర్వహించనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు, రోడ్లపై బాధ్యతారహితంగా వాహనాలు నడిపే పరిస్థితి రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.


## పట్టణ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన పట్టణ సి ఐ వరగంటి రవి



జమ్మికుంట మార్చ్ 13 (వాయిస్ టుడే): జమ్మికుంట ప్రజలకు పట్టణ సిఐ వరగంటి రవి హోలీ మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ సందర్భంగా స్థానికులతో మరియు బిర్యానీ పాయింట్ సెంటర్ వారితో మాట్లాడి రాత్రి 10 గంటల వరకు బిర్యాని పాయింట్ మూసివేయాలని మరియు హోలీ రోజున వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ వెళ్లకూడదని రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండాలని, వాహనాలపై వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉండాలని ఇబ్బంది కలిగిస్తే నిందితులు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రశాంత వాతావరణంలో వారి వారి ఇంటి వద్ద హోలీ సంబరాలు జరుపుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి ప్రజలకు సూచించారు.

## సింగర్‌గా మారిన కేంద్రమంత్రి బండి సంజయ్

### మోదీ కోసం ప్రత్యేక గీతం



కరీంనగర్, మార్చి 13 (వాయిస్ టుడే): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ కోసం ప్రత్యేక గీతాన్ని ఆలపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ గీతంలో మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ దేశానికి ఆయన అందించిన సేవలను గీత రూపంలో వ్యక్తం చేశారు. సాధారణంగా రాజకీయ నాయకులు ప్రసంగాల ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడిస్తారు. అయితే బండి సంజయ్ ఈసారి పాట ద్వారా తన భావాలను వ్యక్తీకరించడం విశేషంగా మారింది. ఈ గీతం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. ప్రజలు పెద్ద ఎత్తున స్పందించడంతో పాటు, బీజేపీ కార్యకర్తలలో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ ప్రత్యేక గీతం ద్వారా బండి సంజయ్ మోదీపై తన గాఢమైన అభిమానాన్ని, విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



## గ్రూప్ 2లో 70వ ర్యాంకు సాధించిన నిఖిల్ రెడ్డిని సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

హుజూరాబాద్, మార్చి 13 (వాయిస్ టుడే): సైదాపూర్ మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన సంత పూరి నిఖిల్ రెడ్డి గ్రూప్ 2లో 70 ర్యాంకు సాధించడంతో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్ పట్టణంలోని బృందావన్ కాలనీలో నివాసముంటున్న నిఖిల్ రెడ్డిని కలిసి అభినందించి,సన్మానించారు. అలాగే కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిఖిల్ రెడ్డి హుజురాబాద్ పట్టణంలో ప్రాథమిక విద్యను,పై చదువుల కోసం హైదరాబాదులో విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని,గతంలో గ్రూప్ 4 పరీక్షల్లో ఏడవ ర్యాంకు సాధించారని తెలిపారు. ప్రస్తుతం కరీంనగర్ డిటిఓ కార్యాలయంలో ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న నిఖిల్ రెడ్డి, తాజాగా గ్రూప్ 2లో 70 వ ర్యాంకు సాధించడం హర్షనీయమన్నారు. భవిష్యత్తులో గ్రూప్ 1 సాధించాలనే సంకల్పం నిఖిల్ రెడ్డికి ఉందని,అందులో కూడా విజయం సాధించి మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు బిజెపి సీనియర్ నాయకులు తిప్ప బత్తిని రాజు పోతుల సంజీవ్ బొరగాల సారయ్య సబ్బని రమేష్ గంట సంపత్ గుడిపాటి కొండారెడ్డి హృతిక్ మోతే మోహన్ పాల్గొన్నారు.



## ఖనీలో అర్ధరాత్రి దాటాక అకస్మాత తనిఖీ చేసిన సిపి అంబర్ కిషోర్

పెద్దపల్లి, మార్చి.13 (వాయిస్ టుడే) గోదావరిఖని అంబర్ కిషోర్న్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలను ఆకస్మికంగా అర్ధరాత్రి తనిఖీ చేసిన రామగుండం సిపి అంబర్ కిషోర్ జా IPS. DIG. గోదావరిఖని ప్రాంతంలో రాష్ట్రంలో నలుమూలల నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇక్కడ వచ్చి నివసిస్తూ సింగరేణిలో ఫర్టిలైజర్ లో ఎన్టిపిసి పవర్ ప్లాంట్ యందు పనిచేస్తూ జీవిస్తారు ఇక్కడ వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉంటారు కాబట్టి వారి యొక్క జీవనశైలి అనేది వేరువేరుగా ప్రత్యేకంగా కొనసాగుతూ ఉంటుంది అంతేకాకుండా వేర్వేరు రాష్ట్రాలు ఒడిశా బీహార్ ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ చతిస్గడ్ మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ పనులు చేస్తూ ఉంటారు. ఇలాంటి ప్రదేశంలో ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి రామగుండం సిపి, అంబటి కిషోర్జా ఐపీఎస్ డిఐజి రాత్రి సమయంలో సుమారు 12 గంటల సమయంలో అర్ధరాత్రి సిబ్బందితో యుక్తంగా సంజయ్ గాంధీ నగర్ రైల్వే ట్రాక్ శివంఎల్పి ఫైన్ లైన్ ఏరియా సి ఎస్ పి ఏరియాలను ఆకస్మికంగా తనిఖీ చేసి చెక్ చేయడం జరిగింది ఈ ప్రదేశాలలో బొగ్గును అక్రమంగా తీసుకోవడం గంజాయిని సేవించడం దొంగిలించడం ఇనుప వస్తువులను సింగరేణి సంబంధించిన వాటిని దొంగిలించడం లాంటి చేస్తూ ఉంటారు అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడం కోసం సిపి డీసీపీ పెద్దపల్లి సార్ గోదావరిఖని ఏసిపి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది . ఇక్కడ ఉన్న ఆకతాయిలను చట్ట ప్రకారం శిక్షించడం కోసం ఆకస్మిక చర్యలను చేపట్టడం జరిగింది దీనిలో సిపి రామగుండం అంబటి కిషోర్జా డిఐజి ఐపీఎస్ స్వయంగా తిరిగి ఇక్కడ ప్రాంతాల గురించి అడిగి తెలుసుకుని ఈ కార్యక్రమాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించినైనది ఇట్టి కార్యక్రమంలో సిపి రామగుండం తో పాటు పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్ గోదావరిఖని ఏసిపి మడత రమేష్ సిఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రవీణ్ రవీందర్ లింగమూర్తి గోదావరిఖని సబ్ డివిజన్ ఎస్ఐలు మరియు సిబ్బంది డిస్టిక్ పార్టీ తదితరులు పాల్గొని చెక్ చేయడం జరిగింది.

## రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు భేషరతుగా క్షమాపణలు చెప్పాలి

**ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి హుందాగా మాట్లాడాలి**

**జిల్లా అధ్యక్షులు జివి రామక్రిష్ణా రావు**



కరీంనగర్, మార్చి 13 (వాయిస్ టుడే):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధినేత అధినేత కెసిఆర్ ను ఉద్దేశించి స్ట్రెచర్,మార్చురీ అని మాట్లాడిన విధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణా రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ దేవుడు మనుషులకు మాత్రమే నోరు ఇచ్చింది ఎలా పడితే అలా మాట్లాడటానికి కాదు అని, అలా అయితే మనిషికి జంతువులకు తేడా ఏమున్నది విమర్శించారు. రేవంత్ రెడ్డి తాను కెసిఆర్ ని ఉదేశించి స్ట్రెచర్,మార్చురీ అన్న మాటలను వెనక్కి తీసుకుని కేసీఆర్ కు, బారాసా కార్యకర్తలకు బేషరుతుగా క్షమాపణ చెప్పాలి అన్నారు.స్ట్రెచర్ లో నుండి మార్చురీకి పోయేది ని ప్రభుత్వమే అని,దేశంలో కాంగ్రెస్ పార్టీ వెస్ట్ బెంగాల్, బీహార్, మహారాష్ట్ర, కేరళ , గుజరాత్, తమిళ్ నాడు, ఒడిశా,ఉత్తర్ ప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో స్ట్రెచర్ నుండి మార్చురీకి పోయి బూడిద కూడా అయింది మల్లి పునర్జన్మ కూడా లేదు అని. త్వరలో తెలంగాణ కాంగ్రెస్ కి కూడా అదే పరిస్థితి అని రేవంత్ రెడ్డి గ్రహించాలి అన్నారు.మహాభారతంలో కౌరవుల అన్న దుర్యోధనుడి జన్మ నక్షత్రం మరియు రేవంత్ రెడ్డి జన్మ నక్షత్రం ఒక్కటే కావచ్చు. దుర్యోధనుడు ఎప్పుడు పాండవుల మీద ఈర్ష,అహంకారం,ద్వేషం పడే వాడు,ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా కెసిఆర్ కుటుంబంపై అదే విధంగా ఉన్నాడు అని, దుర్యోదనుడికి పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంది అన్నారు.బలహీనుడైన రేవంత్ రెడ్డి బలవంతుడైన కెసిఆర్ ను బలహీన పరిచే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి బంగపడుతున్నాడు. ఇప్పటికీనా రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిది అన్నారు.

# హుజురాబాద్ ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో అధ్యక్ష, కార్యదర్శులుగా గెలుపొందిన కాయిత రాములు, కామిని రవీందర్‌లకు ఘన సన్మానం

హుజురాబాద్, మార్చ్ 13 (వాయిస్ టుడే): హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో అధ్యక్ష, కార్యదర్శులుగా గెలుపొందిన కాయిత రాములు, కామిని రవీందర్ లను హుజురాబాద్ లోని ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం అంబేద్కర్ ,పూలే, జగ్జీవన్ రామ్ కమిటీల అధ్యక్షులు ఖాలీద్ హుస్సేన్ ,ఉప్పు శ్రీనివాస్, రొంటాల సుమన్ ల ఆధ్వర్యంలో జరుగగా వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులుగా కాయిత రాములు , కామని రవీందర్ లు గెలుపొందడం హర్షణీయమన్నారు.పాత్రికేయులు సమాజంలో జరిగే సమస్యల పట్ల తమ వంతు బాధ్యత నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలుగు తీసి పాత్రికేయులు ప్రజల పక్షాన నిలబడడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు మాట్లాడుతూ.. తనకు గతంలో కంటే ఇప్పుడు మరింత బాధ్యత పెరిగిందని, సమాజంలోని వివిధ అంశాలపై వార్తలు ప్రచురించడంతోపాటు జర్నలిస్టుల సమస్యలను కూడా పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన నివేష న స్థలాల కోసం ముందుండి పోరాడుతానని, అందుకు అందరి సహకారం ఉండాలని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసే పాత్రికేయులు నేడు కడ దయనీయ పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయుల సంక్షేమం పట్ల ఏ





ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. త్వరలోనే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి నివేషశన స్థలాల కోసం పోరాడే విధి విధానాలు కూడా తెలియజేస్తామన్నారు. తమ నివేషన స్థలాలు సాధించుకునే విషయంలో జరిగే పోరాటంలో ప్రజా సంఘాల నాయకులు తమకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తమపై ప్రేమతో ప్రజాసంఘాలు, జెఎసి,కుల సంఘాలు ఐక్యతగా వచ్చి సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జేఏసీ అధ్యక్షులు ఆవునూరు సమ్మయ్య, ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, మర్త రవీందర్, కొలిపాక సమ్మయ్య , శివ దయాల్ సింగ్ ,పాక సతీష్, సొల్లు బాబు, వేల్పుల ప్రభాకర్, సందెల వెంకన్న, తులసి లక్ష్మణమూర్తి, ఇల్లందుల సమ్మయ్య, చిలక మారి శ్రీనివాస్, సంఘం సత్యనారాయణ, బింగి కరుణాకర్ ,ఇప్పలపల్లి చంద్రశేఖర్, కె.ఆర్ బిక్షపతి, నరేష్, సబ్బని రాజేందర్, కాజీపేట శ్రీనివాస్, రావుల రాజేష్, దాట్ల ప్రభాకర్, రొంటాల సమ్మయ్య, ఎర్ర రాజకుమార్, రేగుల అశోక్, బావు తిరుపతి, గంగిశెట్టి జగదీశ్వర్ ,ములుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్న రెవెన్యూ అధికారులు

**అడిషనల్ కలక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు**



కరీంనగర్, మార్చి 13 (వాయిస్ టుడే): విద్యార్థులకు ఇవ్వాల్సిన సర్టిఫికెట్ విషయంలో రెవెన్యూ సిబ్బంది వేధింపులకు గురిచేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, యువజన సంఘం కార్యదర్శి గూడూరి సురేష్ , రాష్ట్ర కార్యదర్శి పోలె శ్రీనివాస్ తొ కలిసి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల గురుకుల అడ్మిషన్ నోటిఫికేషన్,కేంద్రీయ విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది.దానికి సంబంధించిన ఇన్కమ్, క్యాస్ట్,రెసిడెన్స్,ఓబిసి సర్టిఫికెట్లు అప్లికేషన్ చేయవలసి ఉంటుంది.కానీ ఈ సర్టిఫికెట్లు ఆన్లైన్ చేసుకొని సంబంధిత రెవెన్యూ ఆఫీసులకు వెళితే అది లేదు ఇది లేదు అనడమే కాకుండా మీరు ఎక్కడ ఉంటున్నారో అక్కడనే చేయించుకోవాలని,ఆన్లైన్ ద్వారా చేసిన సర్టిఫికెట్లు ఎక్కడనో పడవేసి తిరిగి మరలా తీసుకువచ్చిన కూడా ఇబ్బందికి గురి చేస్తున్నారు అన్నారు. కరీంనగర్ ఆర్ఐ వేధింపులకు గురి చేస్తున్నారు. కరీంనగర్ రూరల్ మండలం ఆర్ఐ నేను పెట్టను పో అని కారాకండిగా చెప్పడమే కాకుండా ఏమైనా చేసుకో అని, ఎవరికైనా చెప్పుకో అని తనకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నాడు. దీనిని దృష్టిలో పెట్టుకొని వారిపై చర్య తీసుకుని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మరియు నిరుద్యోగ జాబ్ అప్లికేషన్ దృష్టిలో పెట్టుకొని వాటిని సకాలంలో ఆన్లైన్ ద్వారా ప్రింట్ వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం చేసిన ఉపాధ్యాయులు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 13 : బోయినపల్లి మండలం తడగొండ ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయురాలు సునీత బదిలీపై వెళ్లడంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన సన్మానం చేశారు. తడగొండ లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు లేని కారణంగా 2015 సంవత్సరం నుండి మూతపడగా ఉపాధ్యాయురాలు సునీత బదిలీపై తడగొండ ప్రాథమిక పాఠశాలకు రాగా మళ్లీ పాఠశాల తిరిగి ప్రారంభించడానికి అనేక వ్యాసాలు ఓర్చి 31 మంది విద్యార్థులతో మళ్ళీ పునః ప్రారంభించి సొంత ఖర్చులతో ఒక వాలంటీర్ ను నియమించి విద్యార్థులను విద్య బోధన చేస్తూ చదువులో తీర్చిదిద్దారు. మరో టీచర్ 2002లో రావడంతో ఇద్దరు టీచర్లు కలిసి పాఠశాల అభివృద్ధి పరుస్తూ కాంపౌండ్ వాల్ ,వాష్ రూమ్, కిచెన్, గార్డెన్ ఇలా పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తూ పాఠశాల అభివృద్ధికి పాటుపడడం జరిగింది. ప్రస్తుతం ఉపాధ్యాయురాలు సునిత కరీంనగర్ మండలం వీణవంకకు బదిలీ కావడంతో సునిత ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో యు పిఎస్ ప్రధానోపాధ్యాయులు సునీత ,సౌమ్య , రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మచ్చ అనిల్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ

**కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్**

**మృతుని కుటుంబ సభ్యులకు**

**51 వేయి 500 రూపాయల ఆర్థిక సాయం అందజేత**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 13: మచ్చఅనిల్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ అన్నారు.బోయినపల్లి మండలం కొదురుపాక కు చెందిన మచ్చ అనిల్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50వేల రూపాయల నగదు తో పాటు సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ అందజేసిన 50 కిలోల రైస్ బ్యాగులు మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిన్ ఎల్లేష్ యాదవ్ అందజేసిన 50 కిలోల రైస్ బ్యాగులను అనిల్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుటుంబ సభ్యులకు కూసరవీందర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనిల్ కు సంగీత తో 9 ఏళ్ళ క్రితం వివాహం కాగా ఏడు సంవత్సరాల కొడుకు 5 ఏళ్ల కూతురు ఉండగా బీద కుటుంబం కావడంతో నిలువ నీడ ఉండడానికి సరైన ఇల్లు కూడా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చింది. అనంతరం కూస రవీందర్ మాట్లాడుతూ కొదురుపాక చెందిన నిరుపేద వ్యక్తి అయిన మచ్చ అనిల్ అనారోగ్యంతో మృతి చెందడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో వాట్సాప్ గ్రూపులో అనిల్ మృతి విషయం తెలపడంతో కాంగ్రెస్ నాయకులు స్పందించి ఇచ్చిన 51వెయ్యి 500 రూపాయలను అనిల్ కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు అలాగే మృతుని భార్య డిగ్రీ పూర్తి చేయడంతో మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఔట్సోర్సింగ్ లో జాబ్ ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదని మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొత్తపల్లి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగినపల్లి వెంకట రామ రావు, బోలుమాల శంకర్, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, నాగుల వంశీ గౌడ్, కత్తెరపాక రవీందర్, జంగం అంజయ్య, మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్, పిట్టల రమేష్, పెంజర్ల బాలమల్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అనుముల హరికృష్ణ మెరుపుల మహేష్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## న్యూ లక్ష్మీపురం అమ్మపేటలో ఉపాధి హామీ పనులు పరిశీలన



ముదిగొండ మండలం మార్చి 13 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం, అమ్మపేట గ్రామాలలో 2024-25 కి గాను చేపట్టిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించినట్లు ఏపిడి శ్రీదేవి, ఏపీఓ రంగ నాయకమ్మ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ లక్ష్యంతో పేద ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉండేందుకు సంవత్సరంలో వంద రోజులు చట్టపరంగా పని దినాలు కల్పించి వారికి వేతనాలు అందిస్తోందన్నారు అనంతరం పనుల నాణ్యతను పరిశీలించి,కార్మికులతో మాట్లాడి వారికి ఏం అయినా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ఉపాధి హామీ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు వారి వెంట ఆయా గ్రామ పంచాయితీల సెక్రటరీలు డేగల సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ లు రాధా కృష్ణ, స్వరూపా రాణి తదితరులు ఉన్నారు.



## ఇంటింటికి రంజాన్ కిట్స్ పంపిణీ

ఖమ్మం, మార్చి 13 ( వాయిస్ టుడే ): జమాఅతె ఇస్లామీ హింద్ ( జే ఐ హెచ్ ) ఖిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం నగరంలో 100 మంది పేదల ఇంటింటికి వెళ్లి బియ్యం, నునే , పప్పులు ఇతర నిత్య అవసర వస్తువుల ను( రంజాన్ కిట్స్) అందజేశారు ఈ సందర్భంగా ఖిల్లా అధ్యక్షులు అబ్దుల్ మలిక్ మాట్లాడుతూ పేద వర్గాలు కూడా సంతోషంగా రంజాన్ పర్వ దినోత్సవం జరుపుకునేలా ఈ కిట్స్ లను వితరణ చేసామని అన్నారు. ధనవంతులు నిబద్ధతతో పేదలకు దానం చేయాలని ఇస్లాం ఆదేశం అని తెలిపారు . మానవాళి చివరి ప్రవక్త ముహమ్మద్ ( స ) ప్రవచనాలు స్పష్టం చేస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ధనవంతులు జకాత్ , ఫిత్ర చెల్లించాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ నెలలో ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్,ఫయాజ్,అబ్దుల్ రాపె,షేక్ ఇలియాస్, మొయినుద్దీన్, అబ్దుల్ రజాక్,ఇంతియాజ్,గౌస్, నిహాల్ అహ్మద్ బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి రంజాన్ కిట్స్ పంపిణీ చేశారు

# టీడబ్ల్యూజేఎఫ్ చేయూత



ఖమ్మం, మార్చి 13 ( వాయిస్ టుడే ): టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులకు చేయూతనిస్తోంది. వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న జర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకుంటోంది. దీనిలో భాగంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వెలుగు దినపత్రిక రిపోర్టర్ తిరుపతిని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు తన ఇంటికి వెళ్లి గురువారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన జర్నలిస్టు షేక్ రంజాన్ కుటుంబ సభ్యులను కూడా వారి స్వగ్రామానికి వెళ్లి పలుకరించారు. ఇద్దరు జర్నలిస్టుల కుటుంబాలకు కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

వైద్య సేవలు పొందుతూ...తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వెలుగు దినపత్రిక జర్నలిస్టు తిరుపతిని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు పరామర్శించి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. అతని హెల్త్ ప్రొఫైల్ ను పరిశీలించి, మెరుగైన వైద్య సేవల విషయంలో తమ యూనియన్ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి విపత్కర పరిస్థితులున్నా...ఆరోగ్య సమస్యలున్నా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ , కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తిరుపతి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించి భరోసా ఇచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

### రంజాన్ కుటుంబానికి నిత్యావసరాలు, చిరు ఆర్థిక సహాయం

ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అకాల మృతి చెందిన జర్నలిస్టు రంజాన్ కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందని ఫెడరేషన్ నేతలు హామీ ఇచ్చారు. రంజాన్ భార్య నసీమా, పిల్లలను పరామర్శించారు. కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన రంజాన్ ఖమ్మంలో ఛానల్ లో విధులు నిర్వహించేవారు. మూడు నెలల క్రితం ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. ప్రస్తుతం రంజాన్ మాసం కొనసాగుతున్న దృష్ట్యా ఆ కుటుంబం ఇబ్బందులు పడొద్దు అనే ఉద్దేశంతో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు ఇంటికి వెళ్లి పరామర్శించారు. నిత్యావసర సరుకులు అందించారు. రంజాన్ పండుగ నేపథ్యంలో కొత్త దుస్తుల కోసం టీడబ్ల్యూజేఎఫ్ నేత ఖదీర్ చిరు ఆర్థిక సహాయం చేశారు. కన్నీరు మున్నీరవుతున్న రంజాన్ కుటుంబాన్ని ఓదార్చారు. ఎటువంటి సహాయం కావాలన్నా తమను సంప్రదించవచ్చు అని నేతల ఫోన్ నెంబర్లు ఇచ్చారు. యూనియన్లకు అతీతంగా తమ సామాజిక సేవలు ఉంటాయని ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ నేతలు పేర్కొన్నారు. రంజాన్ ఖమ్మంలో అక్రిడేటెడ్ జర్నలిస్ట్ గా పనిచేసిన దృష్ట్యా ఆయన భౌతికంగా లేకున్నా ఆయన కుటుంబానికి ఖమ్మంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రాధాన్యత ఇచ్చేలా చూస్తామని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు హామీ ఇచ్చారు.

## 16న 'భుజం మీద భూమి' పుస్తకావిష్కరణ



ఖమ్మం, మార్చి 13 ( వాయిస్ టుడే ): ప్రముఖ కవి, వాగ్గేయ కారుడు, పాఠ్య పుస్తక రచయిత, ప్రధానోపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య కలం నుండి జాలువారిన 'భుజం మీద భూమి' కవితా సంపుటిని ఈ నెల 16న ఆవిష్కరించనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష కార్యదర్శులు మువ్వా శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని న్యూవిజన్ కాలేజీలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరుగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ విపుర్శకులు జి.లక్ష్మీనర్సయ్య, జిహెచ్ఎంఎ జిల్లా అధ్యక్షులు ఆర్.వీరాస్వామి, జిల్లా విద్యాశాఖాధికారి ఇ.సోమశేఖరశర్మ హాజరై ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ విమర్శకులు సైదులు ఐనాల సమీక్షించనున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమానికి రచయిత్రి పురిమళ్ల సునంద, కవులు రౌతు రవి, వ్నేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, పోతగాని సత్యనారాయణ, యనగందుల దేవయ్య, నామా పురుషోత్తం, అమృతవర్షిణి జయరాజు, టిడబ్ల్యూఆర్ఎస్ లెక్చరర్ ఎస్.రవికుమార్, సిపిఎం నాయకులు సిహెచ్ చలపతిరావు, టిజిఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, కన్నెగంటి అరుణకుమారి, ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నర్సయ్య, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, కోంద్రు బ్రహ్మం తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు, సాహిత్యాభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



## దాహార్తి తీర్చే చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### తొర్రూరు ఎస్సై ఉపేందర్

తొర్రూరు, మార్చి 13 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రం లో బస్టాండ్ వద్ద సబ్ కంట్రోల్ ముందు శ్రీ వాసవి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను గురువారం స్థానిక ఎస్సై ఉపేందర్ ప్రారంభం చేసారు. అనంతరం వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేసి మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమై రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, బాటసారుల దాహార్తి ని తీర్చేందుకు ఆలయం తరుపున, చలివేంద్రం ఏర్పాటు చేయడం మజ్జిగ వితరణ కూడా చేయడం అభినందనీయం అన్నారు. వృద్ధులు పిల్లలు వేసవి తాపనికి గురి కావద్దని తగు జాగ్రత్తలు తీసికోవాలన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ వాసవి దేవస్థాన కమిటీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి వుప్పల నాగేశ్వర్ రావు కోశాధికారి దారం కుమారస్వామి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, కోశాధికారి గోపారపు నిరంజన్, ఆర్య వైష్యాలు వ్యాపారులు బోనగిరి శంకర్, దామెర సరేష్, విశ్వ ప్రసాద్,చీదర వీరన్న, మాశెట్టి రమేష్,నాళ్ల కృష్ణ మూర్తి, చలువాది శ్రీనివాస రావు, వంశీ కృష్ణ, కందగట్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

### డాక్టర్ జేరిపోతుల పరశురామ్

ఖమ్మం, మార్చి 13 ( వాయిస్ టుడే): రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులతో జరగనున్న " ధూం దాం " కార్యక్రమానికి పెద్ద ఎత్తున కవులు కళాకారులు ప్రజలు తరలి రావాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ పిలుపు నిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరుశురాం మాట్లాడుతూ... న్యాయమైన డిమాడ్ లక్ష్యాసదానకు సంపూర్ణ మద్దతూగా ఎంపీలు,రాజ్యసభ సభ్యులు రాజకీయ పార్టీల అధ్యక్షులు ప్రజలు ప్రజాస్వమిక వాదులు రాబోతున్నారని తెలిపారు. 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు "రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1927 ఏర్పడిన సైమన్ కమిషన్ ఇది వాస్తవాన్ని గ్రహించి 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అంటే అది అంబేద్కర్ కృషి వల్ల నాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని, ఆ మహనీయుని ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించడం లేదు అంటే ఆయన విస్మరించడమే చరిత్రను వక్రీకరించడమే అవుతుందని, అంబేద్కర్ త్యాగాలను వారి చరిత్రను కనుమరుగు చేస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తున్న పాలకులు అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మార్చి 10 నుండి జరుగే పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో మాట్లాడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## నగర ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మేయర్

### – సహజ సిద్ధ రంగులతో పండుగ జరుపుకోవాలన్న మేయర్



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 12 : హెూలీ పర్వదినం సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఈ హెూలీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, సహజ సిద్ధమైన రంగులతో సంప్రదాయ పద్ధతులతో ఈ రంగుల పండుగను ఆనందం తో సంతోషంగా జరుపుకోవాలని మేయర్ ఆకాంక్షించారు.

# పంచాయితీ కార్మికులకు, ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి




ఖమ్మం, మార్చి 13 ( వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా 12769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 60 వేల మంది కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు అన్నిటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రతి నెల ఒకటో తారీఖున వేతనాలు ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(%ఖజ×%) ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో లి లో నేడు జరిగింది.యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అమర్లపూడి అప్పారావు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తూ కొవ్వొత్తిలా కరిగిపోతున్న సిబ్బంది సమస్యలు పట్టవా అని అన్నారు. గ్రీన్ ఛానల్ పేరుతో సిబ్బంది వివరాలన్నీ తీసుకొని నాలుగు నెలలు గడిచిన నేటికీ వారి వేతనాలు అందడం లేదని అన్నారు. పేద దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన కార్మికులు నాలుగు నెలలు జీతాలు లేకుండా ఏమి తిని బతకాలని ఆయన ప్రశ్నించారు. పంచాయతీ కార్మికులు చేసిన శ్రమకు అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు వస్తున్న అందుకు కారకులైన కార్మికుల కడుపులు కాలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మిక వర్గ పోరాటాలతో ప్రశ్నించాలని అన్నారు. రేపు ప్రవేశ పెట్టనున్న తెలంగాణ వార్షిక బడ్జెట్లో గ్రామపంచాయతీలకు అధికంగా నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కారానికి పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ల అమలు వల్ల ఉన్న అన్ని రకాల హక్కులను కోల్పోతున్నారని, ఇది కార్మిక వర్గంపై మోడీ సర్కార్ చేసిన అతి పెద్ద కుట్ర అని అభివర్ణించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాల అమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిద్ధం కావాలని మార్చి 12 నుంచి 17 వరకు మండల కేంద్రాలలో భిక్షాటనలి చేయనున్నామని, మార్చి 18న కలెక్టరేట్ల ముందు ధర్నాలు, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా పలు కార్మిక వర్గ సమస్యలపై సమావేశంలో అనేక తీర్మానాలు చేయడం జరిగింది.ఈ సమావేశంలో టి యు సి ఐ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి రామదాస్ టి యు సి ఐ జిల్లా నాయకులు ఆవుల అశోక్, కే శ్రీనివాస్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మేగడ సైదులు జిల్లానాయకులు కొలికపంగు వీరబాబు కత్తుల బిక్ష పాల్గొన్నారు.



## ముగిసిన ఇంగ్లీష్ కాంపిటీటివ్ సర్టిఫికెట్స్ కోర్స్

ఖమ్మం, మార్చి 13 ( వాయిస్ టుడే ): గత నెల రోజులు గా పోటీ పరీక్షల కోసం ఇంగ్లీష్ గ్రామర్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించిన ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ఇంగ్లీష్ విభాగపు ప్రత్యేక శిక్షణ గురువారంతో ముగిసింది.ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.మొహ్మద్ జాకిరుల్లా సర్టిఫికెట్లను గ్రామర్ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి సర్టిఫికెట్ కోర్సు ను నిరంతరాయంగా కొనసాగించిన ఇంగ్లీష్ విభాగానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విభాగాధిపతి డా.ఏ.నర్సమ్మ,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి,డా.బానోత్ రెడ్డి, ఇంగ్లీష్ అధ్యాపకులు కోర్సు కోఆర్డినేటర్ డా.ఎం.రాంబాబు,డా.బంగారి,డా.విజయలక్ష్మి, సరిత, శివాజీ, కోటేశ్వరరావు ఇతర విభాగాల అధ్యాపకుల, విద్యార్థులు పాల్గొన్నారు



## పర్యావరణ హితమైన రంగులు సురక్షితం

ఖమ్మం, మార్చి 13 ( వాయిస్ టుడే) : పండుగల్లో భిన్నమైనది రంగు రంగుల పండుగైన హెూలీ ని పర్యావరణ హితమైన రంగులతో ఆనందోత్సాహాలతో జరుపు కోవాలని,ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నా రు.గురువారంనాడు కళాశాల ఎకోక్లబ్–బాటనీ–మైక్రోబయాలజీ విద్యార్థులు ప్రకృతిలో దొరికే వివిధ పుష్పాలనుంచి సేకరించి తయారు చేసిన సహజసిద్ధమైన రంగులను ప్రదర్శించారు.కార్యక్రమంలో ఎకో క్లబ్ కన్వీనర్, ఇంద్రాణి బాటనీవిభాగాధిపతి డా.జి.ఆర్ గుప్త, అధ్యాపకులు డా.శ్రీనివాస్,డా.ఓంకార్, భార్గవి, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేయండి

### బాధితుడు పతాని కృష్ణయ్య



ఖమ్మం , మార్చి 13 ( వాయిస్ టుడే): స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు పతాని కృష్ణయ్య మాట్లాడుతూ తాటిపూడి గ్రామం వైరా మండలం. నేను సివిల్ ఇంజనీరింగ్ లో మాస్టర్స్ డిగ్రీ ఉంది టి జి ఈ డబల్ యు ఐ డి సి శాఖలో సైట్ ఇంజనీర్ గా 23 సంవత్సరములు సంతృప్తికరంగా సేవలు అందించి యున్నాను . 2017 సంవత్సరంలో నేను %బాూూ% నుండి తెలంగాణ విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ లో విలీనం అయిన తర్వాత వారి మాతృశాఖ వారు జీతాలు తీసుకొని మాకు ఇవ్వలేదు . ప్రస్తుత కలెక్టర్ అనుమతి ఉన్నప్పటికీ నన్ను ఉద్యోగంలోనికి తీసుకొనకుండా , బకాయి జీతాలు ఇవ్వకుండా తీవ్ర మానసిక వేదనకు తెలంగాణ విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. విన్సెంట్ రావు మానసికంగా గురి చేశారు . వైరా శాసనసభ్యులు వారి లెటర్ తెచ్చినప్పటికిని పై అధికారి స్పందించలేదు . పైగా నాపై లేనిపోని సాడీలు సంస్థ ఎండికి ఈ చెప్పారు . దాంతో సంస్థ ఎండి నన్ను వ్యక్తిగత దూషణ చేసేలా దోహదపడ్డారు . నాకు ఉద్యోగము మరియు పెండింగ్ బకాయిలు ఇస్తానని నమ్మించి నా ఆర్టిఐ దరఖాస్తును విర మింపజేసి , నాకు ఉద్యోగము మరియు బకాయలు ఇవ్వకుండా మోసం చేశారు . కనుక నా ఉద్యోగము మరియు నా బకాయిలు ఇప్పించి నన్ను ఆదుకోవాలని మనవి .



## పిల్లల సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, మార్చి –13 ( వాయిస్ టుడే ): బాలల సదనంలో ఉన్న పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బాల సదనం పిల్లలతో ముచ్చటించారు. పిల్లలను క్యాంటీన్ కు తీసుకుని వెళ్లి స్వయంగా భోజనం, స్వీట్ వడ్డించి, వారితో కొంత సమయం ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, బాల సదనం పిల్లలు ఆహ్లాదకరమైన జీవనం కొనసాగేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిల్లలు ఇటీవలె వెళ్ళిన వండర్ లా అనుభవాలను కలెక్టర్ తెలుసుకున్నారు.

పిల్లలతో కలిసి భవిష్యత్తులో అటవీ పర్యాటక ప్రాంతం సందర్శిద్దామని, గుడారాలు ఏర్పాటు చేసుకుని రాత్రంతా సరదాగా అక్కడే ఉండే విధంగా కార్యక్రమం ప్లాన్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలల సదనంలో కంప్యూటర్లు ఏర్పాటు చేసుకొని పిల్లలకు ప్రాథమికంగా కోడింగ్ లాంగ్వేజ్, బ్రౌజింగ్, కెరియర్ గైడెన్స్ కు ఉపయోగపడే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ టూర్ లో భాగంగా టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ ను సందర్శించి పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరోద్దీన్, డిసిపియూ విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 14 మార్చి 2025



## 28వ డివిజన్లో కామదహన కార్యక్రమం

### పాల్గొన్న కార్పొరేటర్ గందే  కల్పన నవీన్..

హోలీ పండుగ సందర్భంగా  28,వ డివిజన్లో కార్పొరేటర్ గందే కల్పనా నవీన్ ఆధ్వర్యంలో పిన్నా వారి స్ట్రీట్ లో కామ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో  పెద్ద సంఖ్యలో డివిజన్ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కల్పన నవీన్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన రంగులతో ఆరోగ్యమైన పద్ధతిలో ఆనందంగా హోలీ పండుగ జరుపుకోవాలని,హాని కలిగించే చైనా కలర్స్, సిల్వర్ కలర్స్ తో హోలీ ఆడితే అలాంటి హాని కలిగించే రంగులతో చర్మ వ్యాధులు  కంటి చూపు పోయే అవకాశం ఉందని అందుకే పకృతి సహజసిద్ధమైన రంగులతో హోలీ పండుగ ను ఆనందం తో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.



## స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 13 :  వరంగల్  జిల్లా కలెక్టర్ సత్య శారద ద్వారా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేయడం జరిగినది. కార్యక్రమం కలెక్టర్  మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపినారు.  జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి  వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 36368 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా అందులో 33,516 మందికి కంటి పరీక్షలు ( 92. 36)% నిర్వహించడం జరిగినది  అని తెలిపినారు. అందులోనుండి 1024 మంది కంటి  దృష్టిలోపాలతో బాధపడుతున్న విద్యార్థినీ విద్యార్థులను గుర్తించి వారికి  ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, జనరల్ హాస్పిటల్ నర్సంపేట, రీజినల్ ఐ హాస్పిటల్ వరంగల్ నందు తిరిగి  నేత్ర వైద్యులతో పరీక్షలు చేస్తూ ఆన్లైన్ లో స్టేట్ కి పంపించడం జరిగినదని తెలిపినారు.  స్టేట్ నుండి 333 మంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాలు రావడం జరిగినది అట్టి అద్దాలను నవోదయ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు  కలెక్టర్ చే పంపిణీ చేయడం జరిగినది అని తెలిపినారు. కార్యక్రమము గురువారం నుండి  జిల్లాలో జిల్లా ఇన్వెజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ గారి పర్యవేక్షణలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరరావు,, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆప్తాలమిక్ ఆఫీసర్లు ప్రతాపగిరి ప్రసాద్, రాజేందర్, నవోదయ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీవిద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 13 : తొలితరం తెలుగు కవయిత్రి, కుమ్మరి కులస్తురాలు శ్రీ ఆతుకూరి మొల్లమాంబ 585వ జయంతి వేడుకలను గురువారం నగరంలోని శ్రీ (శాలివాహన) కుమ్మరి డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ రంగశాయిపేట, శంభునిపేట వారి ఆధ్వర్యంలో రంగశాయిపేటలోని సంఘం భవనంలో  ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ఆవునూరి రవి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ప్రారంభించారు. అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి కందికొండ మోహన్ మాట్లాడుతూ 16వ శతాబ్దానికి చెందిన మొల్లమాంబ వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణాన్ని తేట తెలుగులో సరళమైన పదజాలంతో రచించి మనందరికీ అందించిన గొప్ప మహిళా మూర్తి అని అన్నారు. ఉపాధ్యక్షుడు ఆవునూరి కుమారస్వామి(గడ్డం) మాట్లాడుతూ ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులతో పాటు కోశాదికారులు ఆవునూరి కుమారస్వామి(ఎల్ఐసి), ఆకారపు బిక్షపతి, సలహాదారులు ఆవునూరి దేవేందర్, ఆవునూరి రాంబాబు, కార్యవర్గ సభ్యులు ఆవునూరి రాజేష్, నాంపల్లి శ్రీను, దామరప్పుల విష్ణు మరియు అధిక సంఖ్యలో సంఘం సభ్యులు, కుమ్మరి కులస్తులు పాల్గొన్నారు.

## మాజీ మేయర్ ఆధ్వర్యంలో ఘనంగా హోళీ కామ దహన వేడుకలు



కరీంనగర్, మార్చి 13 (వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని 33వ డివిజన్ లో హోలీ కామ దహన వేడుకలు ఘనంగా జరిగాయి.భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఆదర్శ, చైతన్య, మహాదేవ్, పెద్దమ్మ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ దహన వేడుకలను మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు.నగర ప్రజలకు ముందస్తు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# అజాంజాహి మిల్ కార్మిక భవనం కూల్చివేతపై జాతీయ ఎస్ సి కమిషన్ విచారణ ప్రారంభం



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 12 : అజాంజాహి కార్మిక భవన కబ్జాపై జాతీయ ఎస్సీ కమిషన్ ఆదేశానుసారం వరంగల్ తహసిల్దార్ కార్యాలయంలో గురువారం విచారణ జరిగింది.  గతంలో జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ వడ్డేపల్లి రామచందర్ వరంగల్ నగరంలో పర్యటించినప్పుడు  బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చిన విషయం తెలిసిందే.సంఘటన పై స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ విచారణ చేయాలంటూ కలెక్టర్ ను ఆదేశించిన నేపథ్యంలో వరంగల్ తాసిల్దార్ ఎండి ఇక్బాల్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టడం జరిగింది. విచారణకు వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, అజంజాహి కార్మిక నాయకులు తహసిల్దార్ ఎదుట హాజరై కార్మిక భవనానికి సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించారు.

అనేకమంది దళిత కార్మికులు, కార్మిక భవన పరిరక్షణలో సమితి నాయకులంతా కలిసి వరంగల్ తాసిల్దార్ అడిగిన సమాచారంతో పాటు కార్మిక భవనం యొక్క ఆధారాలు సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత కార్మికులు వారికి జరిగిన అన్యాయాన్ని వివరించడం జరిగినది. తమాకు తగిన న్యాయం చేయాలని వరంగల్ తాసిల్దారి  ద్వారా జాతీయ ఎస్సీ కమిషన్ కు విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ సందర్భంగా వరంగల్ అర్బన్  బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ 75 సంవత్సరాలు కార్మికుల సమావేశాలు సభలకు వేదికైన అజాంజాహి కార్మిక భవనాన్ని తప్పుడు పాత్రలతో కబ్జా చేసి భవనాన్ని కూల్చడాన్ని ఖండించారు. తప్పుడు పత్రలతో కబ్జా చేసిన నరేష్ రెడ్డి అలాగే భవనాన్ని కూల్చిన నమశ్శివాయ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎమ్మార్వో ను కలిసిన వారిలో  ఐఎఫ్టియు వరంగల్ జిల్లా కన్వీనర్ గంగుల దయాకర్ కాశిబుగ్గ జేఏసీ కన్వీనర్ కొనతం కృష్ణ  చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పెరుమాళ్ళ లక్ష్మణ్, ఆజం జాహి మిల్ కార్మికుడు కన్వీనర్ అకెనా వెంకటేశ్వర్లు మరియు బీజేపీ నేత సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలేపాక మార్టిన్ లూథర్, బదిలీ కార్మిక సంఘం యూనియన్ ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి యశోద, బాస్కుల హరినారాయణ, గుత్తికొండ రవి, పల్లకొండ సుధాకర్ కొంపెల్లి ప్రవీణ్, ఆరోగ్యము, కొమ్ముల సందీప్, కంచర్ల విజయ్, తగరం బాబు, నలిగంటి నర్సింగ్గం, జిలకర వీరాస్వామి, మరియు తదితర దళిత, కార్మిక సంఘాలు పాల్గొన్నారు.



## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

మార్చి 13 వరంగల్ తూర్పు: తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా పోచం మైదాన్ జంక్షన్ లో  వద్దిరాజు రవిచంద్ర యువసేన, జాగృతి సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం లో కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సుమారు 300 మందికి ఆలు బిర్యాని పంపిణీ చేయడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ చే కేక్ కట్ చేపించి వృద్ధులు వికలాంగులు బాటసారులకి, ఆటో డ్రైవర్లకు, మున్సిపల్ వర్కర్లకి ఆలు బిర్యాని, కేక్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు రాణి,సందీప్, నాగపూరి రమేష్, బబ్లు, సిరిమల్ల కిరణ్, సామల అజయ్ కుమార్, పసునూటి సుమన్ కుమార్, శ్రీనివాస్, రాజు మాజ్, రబ్బానీ, సుకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు




## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### ప్రశాంతమైన వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలి

హుజురాబాద్ మార్చ్ 13 (వాయిస్ టుడే): హోలీ పండుగ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ హెచ్చరించారు. హోలీ పండుగని పురస్కరించుకుని గురువారం వాహన తనిఖీల్లో భాగంగా ఆయన మాట్లాడారు. హోలీని సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని సూచించారు. మద్యం సేవించి రోడ్లపై హంగామా సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. హోలీ పూర్తి అయిన అనంతరం కాలువలోకి బావుల ,లోతుగా ఉన్న కెనాల వద్దకి వెళ్లకూడదని ఆయన సూచించారు. పోలీస్ యంత్రాంగం హోలీకి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## ఎస్కేయం నేతల అక్రమ అరెస్టుకు ఖండన.... ఎస్ కే యం



సూర్యాపేట: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మార్చి 13న సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి రద్దు చేసినప్పటికీ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల లో ఎస్కేయంలో భాగస్వామ్య సంఘాల నేతలను మోతే, సూర్యాపేట, పెన్ పహాడ్, నూతనకల్, మద్దిరాల, తిరుమలగిరి, నేరేడుచర్ల, తుంగతుర్తి మండలాలలో పోలీసులుఅక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి, మా %శీ%దారి డేవిడ్ కుమార్, వరికుప్పల వెంకన్న, మట్టిపల్లి సైదులు, నల్లెడ మాధవరెడ్డి, నార బోయిన వెంకట్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న ఎస్ కే యం చేస్తున్న ధర్నాకు అనుమతి ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీటిని విడుదల చేయకపోవడం మూలంగా సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గంలో రైతుల పంట పొలాలు వేలాది ఎకరాల్లో ఎండిపోయాయని అన్నారు. ఎస్సారెస్పీ ద్వారా చివరి తడికి నీరు అందిస్తే పంటలు ఎండిపోయే పరిస్థితి దాపరించేది కాదన్నారు. తక్షణమే అధికారులు గ్రామాల్లో పర్యటించి ఎండిపోయిన పొలాలను గుర్తించి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సన్నధాన్యానికి కింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి  పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి, రైతు భరోసా అందించాలని కోరారు.

## హోలీ పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు

### కాముని దహనం సందర్భంగా నగరంలోని పలుప్రాంతాల్లో పర్యటించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్



కరీంనగర్, మార్చి 13 (వాయిస్ టుడే): హోలీ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పలు సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించారు. ప్రార్థన మందిరాలు, జంక్షన్ల వద్ద కేటాయించబడిన సిబ్బందిని మరియు బందోబస్తును స్వయంగా పరిశీలించారు. హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు. హోలీ పండుగ రోజున ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా, ఇతరులకు ఇబ్బంది కలగకుండా,రోడ్లపై పండుగ నిర్వహిస్తూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని వారు సూచించారు. కమిషనరేట్ ప్రజలందరికీ కరీంనగర్ పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## ఉపాధ్యాయురాలుకు సన్మానం

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ మండలం ఆలూరు ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయిని కవిత కు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యాకమిటి,గ్రామస్తులు  సన్మానించారు.పిల్లలతో మెదిలిన తీరు,బోధనలో చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మెక్కోండ రాంరెడ్డి, చిలుక సంజీవ్,పూజిత,స్వరూప, ప్రధాన ఉపాద్యాయులు అక్కనపల్లి సతీష్ ఉపాద్యాయులు సాయికృష్ణ, రమేష్ రెడ్డి, శృతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కే స్కూల్లో ముందస్తు హోళీ సంబరాలు




భీమదేవరపల్లి, మార్చి 13,( వాయిస్ టుడే): ముందస్తు హోలీ సంబరాలు మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని ఎస్ ఆర్ కె ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా ఆనందోత్సవాల నడుమ హోలీ సంబరాలు గురువారం నిర్వహించారు . విద్యార్థులు  ఉపాధ్యాయులు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందం వ్యక్తం చేశారు. సప్తవర్ణాల వేడుక హోలీని చిన్నా పెద్దా తేడాలేకుండా రంగులు చేతపట్టుకొని ఒకరిపై ఒకరు చల్లుకునున్నారు. పాటలు పాడుతూ, ఆటలాడుతూ, నృత్యాలు చేస్తూ జరుపుకున్నారు. కాగా, కెమికల్ కలర్స్కు బదులు సహజ సిద్ధ రంగులు వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు కవిత, మహేశ్వరి, శృతి, అస్మ, లావణ్య, జి. అశ్విని, ప్రవళిక, రామకృష్ణ, ఏ. అశ్విని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## కామరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో వరల్డ్ కిడ్నీ డే సందర్బంగా అవగాహనా కార్యక్రమం

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 13: కామారెడ్డి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్లు మాట్లాడుతూ రోజు 4 నుండి 5 లీటర్ ల నీరు త్రాగాలి మరియు ఉప్పు చక్కెర రోజు తినే ఆహారంలో తగ్గించాలని నాలుగు నెలలకు ఒకసారి రక్త పరీక్ష చేయించుకోవాలని అనవసరంగా నొప్పుల గోలీలు గాని ఇతర చెట్ల మందులు గాని వాడకూడదని దావకానకు వచ్చి సంప్రదించాలని కోరారు ఇందులో భాగంగా కామారెడ్డి జనరల్ హాస్పిటల్లో నెలకి 900 నుండి 1000 మంది పేషంట్ సేవలు తీసుకోవడం జరుగుతుంది అని డాక్టర్లు గుర్తు చేశారు ఇట్టి కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్ ఫరీదా బేగం. మరియు డాక్టర్ బన్సీలాల్. డాక్టర్ వెంకట్. ఆర్ ఎం ఓ యాదగిరి. డాక్టర్ శరత్.నర్సింగ్ సూపర్ ఇండెంట్ స్వరూప రాణి. డయాలసిస్ మేనేజర్ శ్రీనివాస్. మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి.**

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మందనాగక్రిష్ణ , బయ్య.అభిమన్యు**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 13: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద. నాగక్రిష్ణ , బయ్య అభిమన్యు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో మరియు ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని , జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించాలని , ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని డైట్ చార్జీలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో ఇతర వసతి గృహాలలో సక్రమంగా మెనూ అమలు అయ్యేలా అధికారులు పర్యవేక్షణ పెరిగేలా చర్యలు తీసుకోవాలని. పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన అల్ప ఆహారం అందించాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలో ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియ నియంత్రించాలని , ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని , అలాగే జిల్లా కేంద్రంలో న్యాయ విద్య కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు భవ్యశ్రీ , జిల్లా ఉపాధ్యక్షులు రాంచరణ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండల %ఢ% పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో తెంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సి, గౌ౹౹ శ్రీమతి కల్వకుంట్ల కవితక్క జన్మదినం సందర్భంగా స్థానిక హన్మాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ,గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు అనంతరం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ యందు పదవ తరగతి విద్యార్థిని, విద్యారులు పరీక్షలకు సిద్ధమౌతున్న సందర్భంలో ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేసి రానున్న బోర్డు ఎగ్జామ్స్ లో మేరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల %ఢ% పట్టణ శాఖ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎలగందుల ఉదయ శ్రీ,మారం పెల్లి రాణి, మండల ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు, మహేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లు మారంపెల్లి సాయి కుమార్ , కన్నక మహేందర్,మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ కొల్లూరి వేణు, రాజేందర్ గౌడ్ ,నాయకులు ఆంత్రం శ్రీనివాస్,ఇంతియాజ్, శ్రీరాముల సత్యనారాయణ,ప్రతాప్ రెడ్డి, సంతోష్ రావు, వెంకటేష్ నాయక్, సుతారి తిరుపతి, బాబా, కిట్టు ,అలుపట్ల లక్ష్మణ్, భూక్య లక్ష్మీ , జలపతి రెడ్డి, నరేష్, శంకర్ నాయక్, మూజహిద్,,బాపన్న,రాంచంద్రం, గణేష్, లక్ష్మణ్ ,వినోద్, మహేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




**మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై లేవనెత్తిన అంశములో స్పీకర్ను అవమానపరిచారని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడంతో సూర్యాపేట బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు.**

## హెూలీ పండుగ ఆనందంగా జరుపుకోవాలని- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 13: ఈనెల 14న హెూలీ పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు హెూలీ పండగ జరుపుకోవాలన్నారు. సురక్షితమైన రంగులను వాడాలని, రసాయనాలున్న రంగులను వాడ వద్దని, ఇష్టపడని వ్యక్తుల వాహనాలపై రంగు నీరును విసరటం నిషేధం...

## నిఖిల్ భారత్ కాన్వెంట్ హై స్కూల్లో తడి చెత్త,పొడి చెత్త, కార్యక్రమం



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్13: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ గారి ఆదేశాలతో 13 వ వార్డులో ఉన్న నిఖిల్ భారత్ కాన్వెంట్ హై స్కూల్ లో తడి చెత్త, పొడి చెత్త,హానికరమైన చెత్త గురించి అవగాహన కలిగిస్తూ చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని మీ తల్లిదండ్రులకు విన్నవించాలని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుధ్యం పరిశుభ్రత స్వచ్ఛత కోసం మా సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాము. పురపాలిక ద్వారా మేము అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు స్వచ్ఛ సర్వేక్షన్ 2024 సర్వే ప్రారంభమైంది. ప్రజలందరూ మెటుపల్లి మున్సిపాలిటీ చేసే పారిశుద్ధ్య పనులను ఫీడ్ బ్యాక్ అనగా మీ మొబైల్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్ ఉపయోగించి అభిప్రాయము తెలియజేయగలరు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,ప్రిన్సిపాల్ మహర్షి,ఋషి,అశోక్,వినరేష్, నరసయ్య,స్టూడెంట్ అధ్యాపక బృందం పాల్గొన్నారు..



## గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలని బీఎస్పీ ఆధ్వర్యంలో పురపాలక సంఘ కమిషనర్ కు వినతి పత్రం




**మనం నిత్యం శుభకార్యాలలో పూజించే గోవులను వధించవద్దు**

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 14 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ ంలోని హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు గో సంరక్షణ కమిటీ, బి ఎస్ పి పార్టీ ఆధ్వర్యంలో దేశంలో1961 సంవత్సరంలో తీసుకుని వచ్చిన గోవధ నిషేధ చట్టాన్ని హుస్నాబాద్ పట్టణ అంగడిలో అమలు చేయాలని ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రిగారు నిత్యం గోమాతను పూజిస్తారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు కూడా నిత్యం గోమాతను పూజిస్తారు. కానీ ఇక్కడ హుస్నాబాద్ అంగడిలో ఆరోగ్యంగా ఉన్న, 20 ఏళ్లు బతికే అవకాశం ఉండి సంతానము ఉత్పత్తి చేసే గోవులను ఎద్దులను బర్రెలను దూడలను దున్నలను వెటర్నరీ డాక్టర్ అనుమతి లేకుండా మెదక్ లోని పశువధశాలకు అక్రమంగా తరలిస్తున్నారు. పశువులను వధించి హైదరాబాద్ బొంబాయి కలకత్తా గోవా తో పాటు వివిధ దేశాలకు తరలించడం జరుగుతుంది.. గోమాతను మతాలకు అతీతంగా అందరూ గౌరవిస్తారు. ఈ అంగడిలో కటిక వ్యాపారస్తులు అక్రమంగా కొనుగోలు చేయడం, పశువులను వధించడం వలన పశు సంపద హుస్నాబాద్ మరియు చుట్టుపక్కల మండలంల లో గణనీయంగా పశుసంపద తగ్గుతుంది. రైతులు తమ అవసరాలకు ఆవులను, ఎద్దులను, బర్రెలను, దున్నలను కొనుగోలు చేద్దామనుకుంటే అధిక ధరలకు కొనుగోలు చేయవలసి వస్తుంది. ఇంత జరిగిన హిందువుల పార్టీ అని చెప్పుకునే బీజేపీ పార్టీ పశువుల అక్రమ రవాణాను మాత్రం అడ్డుకోవడం లేదు. కావున మున్సిపల్ కమిషనర్ గారు విధిగా కటిక వ్యాపారస్తులు వెటర్నరీ డాక్టర్ అనుమతి తీసుకున్న తర్వాతే రైతుల వద్ద నుండి కొనుగోలు చేయాలని వినతిపత్రం ఈరోజు ఇవ్వడం జరిగింది. చర్యలు తీసుకోకపోతే తీవ్ర ఆందోళన చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ %ఢ% రైతు సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, గో సంరక్షక నాయకురాలు కోడూరు శ్రీదేవి, బిఎస్పి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షులు వెలుపల రాజు, నాయకులు మొగిలిపాక శీను, విక్రమ్, గోమాత కమిటీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీకి మంత్రి పదవి ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను అధిష్టానం గుర్తించాలి...**

**కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గంప ప్రసాద్..**

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 13: కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాజీ మంత్రి,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కు మంత్రి పదవి ఇవ్వాలని,45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్,ఆర్యవైశ్య జిల్లా మహాసభ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ అన్నారు.

ఈ సందర్భంగా గంప ప్రసాద్ మాట్లాడుతూ మైనారిటీ నేతగానే కాకుండా మెజారిటీ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం జరిగిందని, కామారెడ్డి మరింతగా అభివృద్ధి కావాలంటే మంత్రి పదవిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం షబ్బీర్ అలికి ఇవ్వాలని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో శాశ్వత అభివృద్ధి పనులను పూర్తిచేసిన ఘనత ఉన్నదని అన్నారు. పార్టీలు మారిన వారికి పదవులు ఇస్తున్న అధిష్టానం పార్టీనే నమ్ముకుని ఉన్న వారిపైన సరియైన నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని అన్నారు.

## మెటుపల్లి ప్రిన్సిపల్ను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్.13: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్యను గురువారం రోజున అదే కళాశాలలో పూర్వ విద్యార్థులైన డాక్టర్ పడాల తిరుపతి,బిల్ల రాజేందర్ మరియు తదితర అధ్యాపకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వేంకయ్య గత 35 సంవత్సరాలుగా లెక్చరర్ గా విధులు నిర్వహిస్తూ, ఎందరో విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచారని, అద్భుతమైన నైపుణ్యాలతో మరియు జీవన నైపుణ్యాలతో విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపారని,ఇప్పటికి తనదైన శైలిలో కళాశాలను నిర్దేశం చేస్తూ, విద్యార్థులను కళాశాలలో చేర్పించుటతో పాటు ఉత్తీర్ణత ఫలితాల,కళాశాల నిర్వహణలో, అధ్యాపకులతో కలిసి తనదైన ముద్రవేశారని,కళాశాల అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని పూర్వ విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గతంలో ప్రిన్సిపాల్ గా పని చేసిన డాక్టర్ బూర్ల చంద్రశేఖర్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తుంటి దేవన్న,అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్,కామర్స్ హెచ్ ఓ డి మనోజ్ కుమార్, గట్టయ్య,అంజయ్య,సత్తయ్య తదితర అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..




## క్రీడాకారులకు అండగా నిలుస్తాం: రాజ్ కుమార్ రెడ్డి

**క్రికెట్ టోర్నమెంట్ లో విజేతకు రూ.12222 బహుమతిని అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్**

**రాజ్ కుమార్ రెడ్డిని సన్మానించిన నిర్వాహకులు**

నారాయణపేట, వాయిస్ టుడే: సమ్మర్ క్రికెట్ టోర్నీ(ఎస్.ఎస్.సీ.టీ.) ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని ఐటీఐ కాలేజ్ మైదానంలో ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో 5 జట్లు హెూరాహెూరీగా తలపడగా, అందులో ఎస్.ఆర్.జట్టు విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.12222 బహుమతిని అందజేశారు. బుధవారం సాయంత్రం పల్ల బురుజు హనుమాన్ దేవాలయ చౌరస్తాలో ఏర్పాటు చేసిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి భీష్మరాజ్ ఫౌండేషన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.12222 నగదును భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడాకారులు తమకు ఆసక్తి ఉన్న క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచి నారాయణపేట కీర్తిని దశదిశలా వ్యాపింపజేయాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాళ్లను వెలికి తీసేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. నారాయణపేట పట్టణానికి చెందిన కరాటే, కుంగ్ ఫూ తదితర క్రీడాకారులకు ఆర్థిక సహాయం స్వెటర్లను తమ ఫౌండేషన్ ద్వారా అందజేశామని పేర్కొన్నారు. అంతకుముందు టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువలతో ఘనంగా సత్కరించి షీల్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు పి.ప్రభాకర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, అశోక్ కుమార్, కె.రమేష్, బి.శ్రీనివాస్, ధరణిధర్ దీక్షిత్, ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, రుద్రారెడ్డి, నర్సింహులు, శివరాజ్, ఎం.సంతోష్, కృష్ణ, నగరి నాగురావు, మేంగ్జీ నందుకుమార్, బసుదే అశోక్ కుమార్, అధిక సంఖ్యలో క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.




## పూర్తిస్థాయిలో ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు నిరాహార దీక్షలకొనసాగింపు

**మున్సిపల్ కార్యాలయం ఎదుట ఈరోజు నిరసన దీక్ష కార్యక్రమం**

వాయిస్ టుడే ప్రతినికార్యక్రమం14 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘం నందు గత కొన్ని రోజులుగా చేపట్టిన నిరాహార దీక్షలు యధావిధిగా కొనసాగుతున్నాయి అంతేకాకుండా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాడు యధావిధిగా కొనసాగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీలలో పూర్తిస్థాయిలో వర్గీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీం తీర్పును గౌరవిస్తున్నామని చెప్పి, ఎస్సీ 59 కులాలను కేవలం మూడు గ్రూపులుగా విభజించడం సరికాదని అన్నారు. ఏ,బి,సి,డి అని నాలుగు గ్రూపులుగా విభజించి, ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అన్నారు. వర్గీకరణ సమగ్రంగా చేపట్టకుండా గ్రూప్ 1,2,3 నియామకాలు చెయ్యడం సరికాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొలుగూరి అశోక్ మాదిగ, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనగందుల లక్ష్మీనారాయణ మాదిగ, మాజీ కౌన్సిలర్ గాదేపాక రవీందర్, నాయకులు బోయిని రాజశేఖర్ మాదిగ, రాయికుంట శంకర్ మాదిగ, చంచల గణేష్ మాదిగ, అందాసి రాజు, పొన్నాల వినోద్ తదితరులు పాల్గొన్నారు

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 14 మార్చి 2025



# వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 13 : శుక్రవారం రోజున చుంచుపల్లి రైతు వేదిక నందు వాలంతరి ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారు వ్యవసాయ విస్తరణ అధికారులకు రెండు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం ఎం అనిత డైరెక్టర్ ఆఫ్ జనరల్ వాలంటరీ వారు మాట్లాడుతూ ఏ ఈ ఓ లు అందరూ కూడా రైతులకు సాయిల్ కన్జర్వేషన్ నీటిని ఎలా పొదుపు చేస్తూ వ్యవసాయ దిగుబడులు ఎలా సాధించాలని పేర్కొన్నారు. తక్కువ నీటిని వాడి అధిక దిగుబడులను సాధించాలని తెలియజేశారు అదే విధంగా కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం నుండి సైంటిస్ట్ నవీన్ కుమార్ వారు మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతిరోజు గ్రామాలలో రైతుల పంట పొలాలను గమనిస్తూ అదే విధంగా వారికి తగు సూచనలు చేస్తూ ప్రస్తుతం ఉన్న కొత్త పద్ధతులను రైతుల వద్దకు చేరవేస్తూ వారికి సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా ఏవో అన్నపూర్ణ ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయం లోని పద్ధతులు తెలియజేస్తూ రైతులకు రసాయన ఎరువులు తగ్గించి జీవన ఎరువుల ద్వారా భూమి యొక్క సాంద్రతను కాపాడవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబు రావు వాలంటరీ జెడిఎ గౌరీ ఏ డి ఏ సునీత ఏవో ,జిల్లాలోని ఏఈఓస్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నూతన కమిషనర్ సుజాత గారికి పూల బొకేలు, శాలువాలు కప్పి అభినందించిన కాంగ్రెస్ నేతలు**

**కొత్తగూడెం మున్సిపల్ సమస్యలను వివరిస్తూ వినతి పత్రం సమర్పించిన మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు**

**సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె ఇచ్చిన మున్సిపల్ కమిషనర్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 13: కొత్తగూడెం మున్సిపాలిటీ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుజాత ని కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందించి శాలువాలు కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రజా సమస్యలను వివరిస్తూ నాయకులు వినతిపత్రాన్ని కమిషనర్ కు అందించడం జరిగింది

మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో కోతులు కుక్కల బెడద తీవ్రంగా ఉందని, తక్షణం వాటిని పట్టించి సుదూరంగా విడిచి పెట్టించాలని కోరారు,. అట్లాగే రానున్న తీవ్ర ఎండాకాలం దృశ్య మున్సిపాలిటీలో అన్ని బస్తీల లో వార్డులలో మంచినీటి సమస్య ప్రజలకు రాకుండా చూడాలని కిన్నెరసాని మంచినీళ్లను ప్రతిరోజు టైం ప్రకారంగా ప్రజలను అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిధులు మంజూరు చేసి పెండింగ్ లో ఉన్న వివిధ వార్డుల్లో రోడ్లు డ్రైన్లు కల్వర్టులు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం ఏర్పాటు, అన్ని వార్డులు బస్తీలలో ఇంటి నెంబర్లతో కూడిన నేమ్ బోర్డులు, కరెంటు పోల్స్, ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల తొలగింపు, రాజీవ్ పార్కు తో పాటు తదితర సమస్యలను పరిష్కరించి కొత్తగూడం మునిసిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్, సెంటర్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, మాజీ కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, మసూద్, పరమేష్ యాదవ్, తలుగు అనిల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు , బాలిశెట్టి సుందర్ రాజ్, పీతాంబరం, బాల ప్రసాద్, సుందర్ లాల్ కోరి, పల్లపు వెంకటేశ్వర్లు, , బోసు, బండి రాజు గౌడ్, పాసి, జానీ పాషా, వాణి రెడ్డి, హైమావతి, పల్లపు వెంకటేశ్వర్లు, అమడగాని జయప్రకాశ్, హరి,రాజేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు ప్రభుత్వానికి సిఎంఆర్ బియ్యాన్ని అందజేయడానికి తుది గడువు ఈ నెల 17

**సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలి**

**యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రబీ 2023-24 సీజన్ లో మిల్లర్లు ప్రభుత్వానికి సిఎంఆర్ బియ్యాన్ని అందజేయడానికి తుది గడువు ఈ నెల 17 ఉన్నందున, సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం రోజు తన ఛాంబర్ లో రైస్ మిల్లర్స్, అధికారులతో తో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 96 శాతం బియ్యం డెలివరీ పూర్తి అయ్యినందున మిగతా 4 శాతం బియ్యం తుది గడువు లోపు పంపి జిల్లాను ముందంజలో ఉంచాలని కోరారు. ఖరీఫ్ ధాన్యానికి సంబందించి ఇంకా బియ్యం డెలివరీ చేయనివాళ్లు వెంటనే మొదలు పెట్టాలని తెలిపారు. ఎవరైనా మిల్లర్లు ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేస్తే అట్టి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా ఇప్పటినుంచి జిల్లా లో ఏర్పాటు చేసిన తనిఖీ బృందాలు మిల్లులను చెక్ చేసి నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పించాలని ఈ సందర్భంగా కోరారు.మిల్లర్లు కూడా బియ్యం డెలివరీ వేగవంతం చేసిన ఎడల రానున్న యాసంగి పంట కాలంలో వచ్చే ధాన్యానికి తగు స్థలం ఏర్పడుతుందని అదేవిధంగా ఇప్పుడు బియ్యం సరఫరా పూర్తి చేయని మిల్లర్లకు ఎట్టి పరిస్థితులలోనూ ధాన్యం కేటాయింపులు చేయమని తెలియజేశారు. జిల్లా మిల్లర్లు తాము దించుకున్న ధాన్యానికి గాను సరిపడు బ్యాంకు గ్యారంటీని ఇవ్వాలని,రభీ 2022-23 వేలం ధాన్యమునకు గాను తగు చెల్లింపులు పూర్తి చేసి జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టాలని కోరారు.

# గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు

**రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్**

**కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 13 : యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు.

ఈ జూమ్ సమీక్ష సమావేశం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ అశ్వరావుపేటలో ఐటిఐ స్థాపనకు స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. గుర్తించిన స్థలం రహదారికి దగ్గరలో ఆర్టీసీ రవాణా సౌకర్యం కూడా ఉందని, దగ్గరలో పరిశ్రమలు కూడా ఉన్నాయని, ఐటిఐ స్థాపనకు అన్ని రకాల అనువైన స్థలాన్ని గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోనే అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ కు హబ్ గా ఉందని మరియు అశ్వరావుపేటలో వ్యవసాయ కళాశాల కూడా ఉన్నందున ఐటిఐ కళాశాలలో వ్యవసాయనికి సంబంధించి కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. దానికిగాను ఏ కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎక్కువ లాభం చేకూరుతుందో తగిన నివేదికల సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ కలెక్టర్ కు సూచించారు.

# అడేపు వీరబాబుకు ఆర్థిక సాయం



పాలేరు,మార్చి 13 (వాయిస్ టుడే ): రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో వర్కర్‌గా విధులు నిర్వర్తించిన గైగొళ్ళపల్లి గ్రామానికి చెందిన ఆడెపు వీరబాబుకు కూసుమంచి మండల జర్నలిస్ట్ లు గురువారం అర్థిక సాయం అందించారు.గత కొద్ది నెలల క్రితం క్యాంపు కార్యాలయంలో తన విధులు నిర్వహించి,అనంతరం తన ఇంటికి వెళుతున్న క్రమంలో కాంపు కార్యాలయం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆతను తీవ్ర గాయలపాలైనారు. సుమారు నెల రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన పిదప డిచార్జ్ అయ్యి గట్టుసింగారం గ్రామంలో వైద్యసేవలు పొందుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన వైద్య సేవల కోసం కూసుమంచి మండలం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఆయన నివాసానికి వెళ్ళి వీరబాబును పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మానసిక ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా పెంద్ర అంజయ్య మాట్లాడుతూ.. మండలంలో కొన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని జర్నలిస్టులు భావిస్తున్నట్లు తెలిపారు.గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, గట్టుసింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, జర్నలిస్టులు పెంద్ర అంజయ్య, మాతంగి భార్గవ్, కొండా శ్రీనివాస్ రావు,సారబుడ్ల గోవిందరెడ్డి, గరిణి నాగేశ్వరరావు, ఇరుగు శ్రీనివాస్ రావు,కొలికపొంగు సతీష్,పోశం నాగార్జున,భూక్యా రాజేష్, రాయబారపు రమేష్,జల్లేపల్లి వెంకటేశ్వర్లు, వడ్డెబోయిన వెంకయ్య, మెడవరపు రాంబ్రహ్మం, వేముల జనార్ధన్, కొమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రానికి వాటర్ ఫ్రిజ్‌ను అందజేసిన గట్టు కరుణశ్రీ



పాలేరు, మార్చి 13 (వాయిస్ టుడే ).....గుక్కెడు నీళ్ల కోసం అల్లాడుతున్న ప్రజలకు గౌతమి విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు ... ప్రమీల దంపతుల కుమార్తె అమెరికాలో ఉంటున్న గట్టు కరుణ శ్రీ అండగా నిలిచింది. చల్లటి చలివేంద్రాన్ని 50 వేల రూపాయల వాటర్ ఫ్రిజ్ దానం చేసి బాసటగా నిలిచి నేనున్నానంటూ భరోసా ఇచ్చింది. నియోజకవర్గంలోని పిండిప్రోలు గ్రామంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఎదుట కాంపాటి బాబురావు ... ప్రమీల దంపతుల కుమార్తె అమెరికాలో నివసిస్తూ గట్టు కరుణ శ్రీ 50 వేల రూపాయల వ్యయంతో డ్రింకింగ్ వాటర్ ఫ్రిజ్ అందజేయగా గురువారం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ సూర్య ప్రతాప్ ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ బాటసారుల దాహార్తిని తీర్చిన గట్టు కరుణశ్రీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండుతున్న ఎండలకు మంచినీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని ఇలాంటి చలివేంద్రాలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌతమి విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్ అజ్మీర శంకర్ సోమయ్య చారి,లక్ష్మమ్మ, ప్రవళిక, పరికపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కామదహనం కార్యక్రమములో పాల్గొన్న జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 13 : మహబూబ్ నగర్ పట్టణం లోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ చౌరస్తాలో కామదహనం కార్యక్రమం నందు పాల్గొని పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ డి.జానకి, కామదహనం సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ధర్మ పరిరక్షణే మా లక్ష్యం అని తెలిపారు. హెూలీ పండుగకు మానవ విలువల ప్రాధాన్యతను తెలియజేస్తూ, చెడు పై మంచి విజయం సాధించినదానికి నిదర్శనంగా కామదహనం నిర్వహిస్తారని పేర్కొన్నారు. హెూలీ పండుగను శాంతి భద్రతల మధ్య జరిపేందుకు పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ జానకి మహబూబ్ నగర్ పట్టణంలో ప్రధాన కూడళ్లను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. అల్లారి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలు హద్దులు దాటి సంబరాలు జరుపుకోవద్దని సూచించారు. హెూలీ పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సాగునీటిని జాగ్రత్తగా వాడుకోవాలి....

**పాలేరు రిజర్వాయర్ సందర్శించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



పాలేరు, మార్చి 13 (వాయిస్ టుడే..) : ముందస్తు ప్రణాళికలతో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు సమిష్టిగా రైతుల పంటలను కాపాడేందుకు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ ముజేమ్మిల్ ఖాన్ పర్యటించారు.తొలుత పాలేరు రిజర్వాయర్ ను అధికారులతో కలిసి సందర్శించి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం,వాటర్ ఇన్ ఫ్లో లెవల్స్, సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు వదులుతున్న జలాల అవుట్ ఫ్లోను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం సమస్యలు ఉంటే, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అధికారులను కోరారు..ఆనతరం తల్లంపాడు గ్రామంలో రైతులతో కలిసి పోలాల్లో పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. సాగునీరు కష్టాలు ఏమైనా ఉన్నయా అని అడిగి తెలుసుకున్నారు. తల్లంపాడు కాల్వగట్టు నుండి యడవల్లి గ్రామంలోని పోలాలను ప్రత్యేక్షంగా చూసేందుకు రైతు బైక్ పై ప్రయాణించి మిర్చి, మొక్కజొన్న, టమాటా పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో సాగునీరు సరఫరా సమర్ధవంతంగా చేసేందుకు నీటిపారుదల, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పంట నష్టాన్ని తగ్గించాలని అన్నారు.ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. సాగర్ క్రింద పంటలు ఎండి పోవడానికి వీలు లేదని స్పష్టంగా తెలిపారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని ఆధిలారులను ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులతో పాటు అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పంటల సంరక్షణకు సాగర్ జలాలు పాలేరు రిజర్వాయర్ నుండి సరఫరా జరుగుతుందని రైతులు ఎవరూ అందోళలన చెందవద్దని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ అదేశించారు.కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ ఏడి సరిత, తాసిల్దార్ కరుణ శ్రీ,ఏవో వాణి తదితరులు ఉన్నారు.